రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 53 | గురువారం 20 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 53 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 20 THURSDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00

## మళ్లీ ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ తిరిగొచ్చింది...!

అమరావతి: కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి పారిశ్రామికవాడలో అశోక్ లేలాండ్ ప్లాంట్(బస్సుల బాడీ బిల్డింగ్ యూనిట్)ను ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, అశోక్ లేలాండ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.అమరావతిలో ప్రారంభమైన తొలి ఆటోమొబైల్ ప్లాంట్‌గా అశోక్ లేలాండ్ నిలిచింది. మల్లవల్లి పారిశ్రామికవా డలోని 75 ఎకరాల్లో ఈ ప్లాంట్ విస్తరించి ఉంది. ఈ ప్లాంట్‌లో ఎలక్ట్రిక్, డీజిల్ బస్సుల బాడీ బిల్డింగ్ యూనిట్ ఏర్పాటు చేసింది హిందూజా గ్రూప్. ఈ ప్లాంట్ ఏడాదికి 2400 బస్సుల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది. ఈ యూనిట్ ద్వారా ఫేజ్-1లో 600 మందికి ఉపాధి లభిస్తోంది. ఇక, ఫేజ్-2లో 1200 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.హిందూజా గ్రూప్ అనుబంధ సంస్థ అయిన అశోక్ లేలాండ్ ప్రపంచంలో బస్సుల ఉత్పత్తిలో నాలుగో స్థానం ఉంది. కాగా, మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్‌లో అశోక్ లేలాండ్ ప్లాంట్ ను ప్రారంభించడానికి ముందు హనుమాన్ జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయంలో మంత్రి లోకేష్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు మంత్రి లోకేశ్‌కు ఆశీర్వచనాలు అంజేశారు.మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధికి సంబంధించి అధికారులు రూపొందించిన మాస్టర్ ప్లాన్ పై ఉండవల్లి నివాసంలో సమీక్షించారు మంత్రి లోకేశ్. ప్రముఖ దేవాలయాల తరహాలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.రహదారుల నిర్మాణం, వసతి, ఇతర సదుపాయాలు, పార్కింగ్ తదితర అంశాలపై అధికారులకు ఈ



సందర్భంగా పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో భక్తులు స్వామివారిని దర్శించుకోవాలని, అందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ ను తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఇందుకు ఆలయ పండితులతో పాటు నిపుణుల సలహాలు తీసుకోవాలని మంత్రి సూచించారు.మంగళగిరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టుల డీపీఆర్ లపై అధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్ సమీక్షించారు. పలు సూచనలు చేశారు. ఎంటీఎంసీ పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రేనేజీ, డ్రింకింగ్ వాటర్, స్టార్మ్ వాటర్(వర్షపు నీటి నిర్వహణ) ప్రాజెక్టులకు సంబంధించి మే నెలలో పనులు ప్రారంభించి ఏడాదిన్నరలోగా పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆయా ప్రాజెక్టుల డీపీఆర్ లను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.భారతదేశంలోని ఆటోమొబైల్ రంగంలో రెండో అతిపెద్ద వాహన తయారీ సంస్థగా పేరుపొందిన "అశోక్ లేలాండ్ ప్లాంట్ ను మల్లవల్లిలో ప్రారంభించిన మంత్రి నారా లోకేష్.మంగళగిరి సమీపం చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రి నిర్మాణంపై ఆసుపత్రి సాధన కమిటీ సభ్యులు, అధికారులతో ఉండవల్లి నివాసంలో సమీక్ష నిర్వహించారు మంత్రి నారా లోకేశ్. వందపడకల ఆసుపత్రిని భవిష్యత్తులో జి ప్లస్3 కి విస్తరించేలా నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. డాక్టర్లు, నర్సులు, పేషెంట్ల బంధువులు, రోగులకు వేర్వేరు నడకదారులు ఉండేవిధంగా డిజైన్‌లో మార్పులు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో ప్రత్యేకంగా డి అడిక్షన్ సెంటర్‌ను కూడా ఏర్పాటుచేయాలని ఆదేశించారు. సాధన కమిటీ సూచనల మేరకు డిజైన్‌లో పలు మార్పులు, చేర్పులు చేయడం జరిగిందన్నారు.

## ఏపీ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య కీలక ఒప్పందం...



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదురింది. ఆరోగ్య సంరక్షణ, మెడ్‌టెక్, విద్య, వ్యవసాయం వంటి కీలక రంగాలలో తక్కువ ఖర్చుతో కూడుకున్న, విస్తరించ దగిన పరిష్కారాలను అనుసంధా నిం చడం ద్వారా ప్రజల సంక్షేమం కోసం సాంకేతి కతను ఉపయోగించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రాభివృద్ధి దిశగా ఇరువురు అనేక అంశాలపై లోతైన చర్చ జరిపారు. ఈ సందర్భంగా ఒప్పందంపై సంతకాలు జరిగాయి.ఈ అవగాహన ఒప్పందం ఏపీ గవర్నమెంట్, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక సహకారానికి రూపకల్పన చేస్తుంది. దీనిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించిన భాగస్వాములకు, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలలో వివిధ ప్రయోజనాల కోసం గేట్స్ ఫౌండేషన్ మద్దతు ఇస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య విశ్లేషణ, ఆటోమేటెడ్ డయాగ్నస్టిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం జరుగుతుంది. వ్యవసాయంలో, ఏఐ ఆధారిత సలహా వేదికలు, ఖచ్చితమైన వ్యవసాయం, వనరుల నిర్వహణ కోసం ఉపగ్రహ ఆధారిత వ్యవస్థ లను ప్రవేశపెట్టనున్నారు.కాగా, గేట్స్ ఫౌండేష న్ మద్దతుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలనే తన నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. "గేట్స్ ఫౌండేషన్‌తో మా భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుంది. ఏఐ ఆధారిత పాలన, మానవ మూలధన అభివృద్ధి, ఆరోగ్యం, వ్యవసాయం, విద్యలో సాంకేతిక ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా, ఈ అవగాహన ఒప్పందం ద్వారా వచ్చే ఫలితాలు మన రాష్ట్రానికి మాత్రమే కాకుండా, ఇతర ప్రాంతాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయి" అని ముఖ్యమంత్రి అన్నారు.డేటా ఆధారిత ఆవిష్కరణ ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని బిల్ గేట్స్ ప్రశంసించారు. "మా భాగస్వా మ్యం యొక్క సామర్థ్యం ప్రోత్సాహకరంగా ఉంది. ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి తక్కువ ఖర్చుతో, స్థానికంగా ఉత్పత్తి చేయబడిన రోగ నిర్ధారణలు, వైద్య పరికరాలను అందిం చడంలో ఇది ఎంతగానో ఉపయో గపడుతుంది. ఆరోగ్యం, వ్యవసాయం, విద్య వంటి కీలక రంగాలను పరిష్కరించడానికి ఏఐ, సాంకేతిక పరిష్కారాలను ఉపయోగించడం ద్వారా, భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు కూడా ఆదర్శంగా నిలవవచ్చు" అని బిల్ గేట్స్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య అధికారులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## కడప ఎస్పీని కలిసిన వివేకా హత్య కేసు నిందితుడు సునీల్ యాదవ్

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద హత్య కేసు నిందితుడు సునీల్ యాదవ్ నేడు కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను కలిశాడు. తనకు ప్రాణహాని ఉందని, తనకు భద్రత కల్పించాలని అర్థించాడు. వివేకా హత్య కేసులో ఇతర నిందితులు తనను జైల్లో బెదిరించారని వెల్లడించాడు. బెయిల్ పై బయటికి వచ్చిన తర్వాత కూడా బెదిరింపులు వస్తున్నాయని పేర్కొన్నాడు. తాను మాట్లాడే విషయాలు కొందరికి నచ్చడం లేదని సునీల్ యాదవ్ తెలిపాడు. వైసీపీ పెద్దల నుంచి తనకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశాడు. కాగా, 'హత్య' అనే సినిమాలో తనను, తన తల్లిని ఎంతో క్రూరంగా చిత్రీకరించారని సునీల్ యాదవ్ వాపోయాడు. ఆ సినిమాను నిలిపివేయాలని కూడా ఎస్పీని కోరాడు. వివేకా హత్య కేసులో సునీల్ యాదవ్ ఏ2గా ఉన్న సంగతి తెలిసిందే. గతేడాది అక్టోబరులో అతడికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

## త్వరలో భారత్‌కు రానున్న సునీతా విలియమ్స్..

అమరావతి : తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ ఎట్టకేలకు పుడమిని చేరుకున్నారు. ఆమెతో పాటు మరో ముగ్గురితో భూమికి బయల్దేరిన స్పేస్ ఎక్స్ క్రూ డ్రాగన్ బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు ఫ్లోరిడా సముద్ర తీరంలో సురక్షితంగా దిగింది. వారి రాకను ప్రపంచమంతా ఊపిరి బిగబట్టి చూసింది. వారు క్షేమంగా భూమిపైకి ల్యాండ్ కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇక సునీత సురక్షితంగా పుడమికి చేరడంతో భారత్‌లోని ఆమె పూర్వీకుల గ్రామంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె బంధువు ఒకరు మీడియాతో మాట్లాడారు. సునీతా విలియమ్స్ త్వరలోనే భారత్‌కు వస్తారని ఆమె వెల్లడించారు. తొమ్మిది నెలల నిరీక్షణకు తెరదించుతూ అంతరిక్షం నుంచి సునీత క్షేమంగా భూమికి తిరిగిరావడంతో గుజరాత్ రాష్ట్రంలోని ఝూలాసన్‌లో ఆమె



బంధువులు, స్థానికులు బాణసంచా కాల్చి నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. సునీత బంధువు ఫాల్గుణి పాండ్య గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ... "సునీత కోసం తొమ్మిది నెలలుగా ఎదురుచూస్తున్నాం. అంతా సాఫీగా జరిగినందుకు హ్యాపీగా ఉంది. ఆమె పుడమిపై దిగిన క్షణాలు అపురూపం. ఎలాంటి సవాళ్లనైనా ఆమె ఎదుర్కోగలదు. మా అందరికీ ఆమెనే ఆదర్శం. ఇప్పుడంతా సునీతకు ఫ్యామిలీ టైమ్. త్వరలోనే ఆమె భారత్‌కు రానున్నారు. మేమంతా కలిసి వెకేషన్ ప్లాన్ చేస్తున్నాం. సునీత అంతరిక్షంలో ఉన్నప్పుడు కూడా ఆమెతో మేము టచ్‌లోనే ఉన్నాం. ఇటీవల నేను ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళాకు వెళ్లగా ఆ విశేషాలను ఆమె రోదసి నుంచే అడిగి తెలుసుకున్నారు" అని ఫాల్గుణి పాండ్య మీడియాతో అన్నారు. కాగా, అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ కూడా సునీతా విలియమ్స్‌ను భారత్‌కు ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రధాని ఆమెకు ఓ లేఖ రాశారు. "మీరు భూమికి తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుంది" అని మోదీ తన లేఖలో పేర్కొన్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి తానా అధికారిక ఆహ్వానం

అమరావతి: :తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా తానా ఆధ్వర్యంలో జులై 3 నుండి 5 వరకు అమెరికా మిషిగాన్ రాష్ట్రం, నోవీ నగరంలోని శుభర్బన్ కలెక్షన్ షోప్లేస్ వేదికగా 24వ తానా మహాసభలు నిర్వహించనున్నారు.ఈ మహాసభలకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ని ముఖ్య అతిథిగా ఆహ్వానించేందుకు తానా ప్రతినిధులు ఆయన్ను అసెంబ్లీలో స్పీకర్ చాంబర్ లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా తానా కాన్ఫరెన్స్ చైర్మన్ నాదెళ్ళ గంగాధర్, మాజీ అధ్యక్షులు జయరామ్ కోమటి, కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంట్ర, చందు గొర్రెపాటి, శ్రీనివాస్ నాదెళ్ళ. తదితరులు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కి సభ వివరాలను తెలియజేసి, ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.తానా సంస్థ ఉత్తర అమెరికాలో అతి పెద్ద తెలుగు సంఘంగా గుర్తింపు పొందింది. ఈ సంస్థ నార్త్ అమెరికా తెలుగు సమాజానికి సామాజిక, సాంస్కృతిక, విద్యా రంగాల్లో విశేష సేవలందిస్తోంది అని . ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే తానా మహాసభలు భారతీయ వర్గాలలో అతిపెద్ద సదస్సులలో ఒకటిగా నిలుస్తాయి అని ఈ సందర్భంగా తానా మహాసభల చైర్మన్ గంగాధర్ నాదేళ్ళ అన్నారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక, వ్యాపార, ఆధ్యాత్మిక, రాజకీయ, వైద్య, ఇంజనీరింగ్, శాస్త్ర రంగాల్లో పేరుపొందిన ప్రముఖులు, కళాకారులు, రచయితలు, సినీ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, ఆధ్యాత్మిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొంటారు. ప్రతిసారి దాదాపు 10,000 మందికిపైగా తెలుగు ప్రజలు ఈ మహాసభలకు హాజరవుతారు అని వారు తెలిపారు .గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు హాజరు వల్ల మహాసభలకు మరింత మన్నన లభిస్తుందని, ఈ సందర్భంగా ఆయన్ను ఆహ్వానించడాన్ని తాము గౌరవంగా భావిస్తున్నామని తానా ప్రతినిధులు తెలిపారు.



## మర్రి రాజశేఖర్ రాజీనామా వెనక్కి తీసుకోవాలని కోరిన బొత్స

అమరావతి: ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యాక వైసీపీ నుంచి వలసలు భారీగా కొనసా గుతున్నాయి. జగన్ నాయక త్వంలోని వైసీపీ నుంచి తాజాగా మరో వికెట్ పడింది. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వైసీపీకి రాజీనామా చేశారు. పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటిం చారు. దీనిపై శాసనమం డలిలో విపక్షనేత, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారా యణ స్పందించారు. రాజీనామా ఉపసంహరి ంచుకో వాలని మర్రి రాజశేఖర్ ను కోరా రు. అయితే మర్రి రాజశేఖర్... బొత్స విజ్ఞప్తికి స్పందించలేదని తెలుస్తోంది.వైసీపీకి ఇటీవల కాలంలో నలుగురు ఎమ్మెల్సీలు దూరమయ్యారు. ఇప్పుడు మర్రి రాజశేఖర్ రాజీనామాతో ఆ సంఖ్య ఐదుకి పెరిగింది. పోతుల సునీత, జయమంగళ వెంకటరమణ, బల్లి కల్యాణచక్రవర్తి, కర్రి పద్మశ్రీ వైసీపీకి రాజీనామా చేయడం తెలిసిందే. చిలకలూరిపేట వైసీపీ ఇన్చార్జిగా మాజీ మంత్రి విడదల రజనిని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. రజని నియామకం తర్వాత మర్రి రాజశేఖర్ వైసీపీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు.

# ఆ డేటా కోసం చెప్తారా.. బొత్సా



**అమరావతి,:**వైసీపీ హయాంలో వైసీపీ హయాంలో ఎంతమంది విద్యార్థులు ఏ స్కూల్ లో చదువుతున్నారో డేటా లేదని, విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన బొత్స.. డేటా ఎందుకు లేదో సమాధానం చెప్పాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్ లో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గారనే అంశంపై మండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. విద్యారంగంపై సభలో చర్చ జరిగినప్పుడు వైసీపీ సభ్యులు పారిపోయారు. ఇప్పుడు ప్రశ్నిస్తున్నారు. హౌస్ అజెండా బీఏసీ నిర్ణయిస్తుంది. విద్యలో సంస్కరణలపై చర్చ జరగాలని వైసీపీనే కోరింది. మేం సన్నద్ధమై సభకు వచ్చాం. హౌస్ ఛైర్మన్ ఆదేశాల ప్రకారం నడుస్తుంది. ప్రతిపక్ష పార్టీ చెప్పినట్లు నడవదు. తమకు కావాల్సినప్పుడు చర్చ పెట్టాలని, ఈ రోజు మూడ్ బాగాలేదు, మేం బయటకు వెళ్లాలని, వేరే పనులు ఉన్నాయని, పార్టీ మీటింగ్ లు ఉన్నాయని వాయిదా వేయాలనుకుంటే అందుకు ప్రభుత్వం, ఛైర్మన్ సిద్ధంగా లేరని మండిపడ్డారు. బొత్స సీనియర్ నాయకులని, మంత్రిగా పనిచేశారని, ఆలోచించి మాట్లాడాలని అన్నారు. విద్యారంగంపై సభలో విపులంగా చర్చించడం జరిగింది. నోట్ కూడా ఇచ్చాం. అది చదవాలని వైసీపీ సభ్యులకు సూచించారు.

**12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరం కావడంపై చర్చకు సిద్ధం:** ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్ విద్యలో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గారనే వ్యాఖ్యలకు నేను కట్టుబడి ఉన్నా. బొత్స మంత్రిగా ఉన్నప్పుడు పాఠశాల విద్యలో ఎంతమంది విద్యార్థులు చదివారో లెక్కలు చెప్పాలని సవాల్ చేశారు. దీనిపై చర్చకు సిద్ధం. ఎక్కడ తగ్గారు, ఏ పాఠశాలలో తగ్గారు, ఎక్కడికి వెళ్లారు, ఏ ప్రైవేటు పాఠశాలలో సంఖ్య పెరిగిందో మేం చెబుతాం. వైసీపీ హయాంలో డ్రాప్ బాక్స్ విధానం తీసుకువచ్చారు. గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో పెంచేందుకు విద్యార్థులను డ్రాప్ బాక్స్ లో పెట్టారు. 17 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సున్న విద్యార్థులు లక్ష మంది పాఠశాల విద్యలో ఉన్నారు. ఆ వివరాలన్నీ ఇవ్వగలం. టోఫెల్ గురించి మాట్లాడుతున్నారు. నేషనల్ అచీవ్ మెంట్ సర్వే చూస్తే.. 2017లో ఇంగ్లీష్ లో భారతదేశంలో నాలుగో స్థానంలో ఉన్నాం. వైసీపీ హయాంలో 14 స్థానానికి ఎందుకు పడిపోయామో సమాధానం చెప్పాలి. పదో తరగతి సోషల్ సైన్స్ లో 6వ స్థానం నుంచి 24వ స్థానానికి ఎలా పడిపోయామో చెప్పాలి. సైన్స్ విషయానికి వస్తే మొదటిస్థానం నుంచి 15వ స్థానానికి పడిపోయాం. గణితంలో మొదటిస్థానం నుంచి 12వ స్థానానికి ఎలా పడిపోయామో చెప్పాలి.

**ఏ పాఠశాలలో ఐబీ సిలబస్ అమలుచేశారో సమాధానం చెప్పాలి:**ఐబీ విషయానికి వస్తే కేవలం ఒక కన్సల్టింగ్ రిపోర్ట్ కోసం రూ.4.86 కోట్లు ఖర్చు పెట్టారు. ఐబీ కరిక్యులమ్ అమలు చేశామని ఎలా చెబుతారు? ఏ పాఠశాలలో అమలు చేశారు ఐబీ? సమాధానం చెప్పాలి. సీబీఎస్ఈ విషయంలో విద్యార్థులను సన్నద్ధం చేయలేదు. మాక్ టెస్ట్ నిర్వహిస్తే కనీసం ఒక సబ్జెక్ట్ లో 90శాతం మంది ఫెయిల్ అయ్యారు. ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వకుండా, పిల్లలను సన్నద్ధం చేయకుండా సీబీఎస్ఈ తీసుకువచ్చారు. ఇప్పుడు పరీక్షలకు అనుమతిస్తే.. వారు ఫెయిల్ అయితే సోషల్ ఇష్యూస్ వస్తాయి. చిన్న వయసులోనే పెళ్లిచేస్తారు. సీబీఎస్ఈ విధానాన్ని మేం ఉపసంహరించలేదు, వాయిదా వేశాం. టోఫెల్ కు రూ.60 కోట్లు ఖర్చుపెట్టారు. ఎందుకు ఇంగ్లీష్ పడిపోయిందో సమాధానం చెప్పాలి. ఆ రోజు నేను సుదీర్ఘంగా చర్చించాం. అప్పుడు చర్చలో పాల్గొనకుండా ఈ రోజు వచ్చి మాట్లాడటం సరికాదు. హౌస్ రూల్స్ బొత్స గారికి తెలుసు. ఏ అంశంపైనైనా చర్చకు మేం సిద్ధంగా ఉన్నాం.

**వైసీపీ హయాంలో ఎంతమంది విద్యార్థులు ఏ స్కూల్ లో చదువుతున్నారో డేటా లేదు:**కనీసం ఎంతమంది పిల్లలు, ఏ స్కూల్ లో చదువుతున్నారో డేటా లేకుండా వైసీపీ చేసింది. రెండేళ్లు మంత్రిగా పనిచేసిన బొత్స.. డేటా ఎందుకు లేదో సమాధానం చెప్పాలి. ఏ టీచర్ ఏ స్కూల్ లో పాఠాలు చెబుతున్నారో డేటా లేదు. సమాధానం చెప్పాలి. ఏ డేటా లేక బేసిక్ డ్యాష్ బోర్డ్ తయారు చేయలేకపోతున్నాం. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిప్పుడు 6నెలల్లో డ్యాష్ బోర్డు రూపొందించాం. గ్రిప్ వచ్చింది. విద్యారంగంలో ఇప్పుడిప్పుడే డ్యాష్ బోర్డ్ తయారవుతోంది.

**వైసీపీ మాదిరిగా విద్యార్థులను రాజకీయ కార్యక్రమాలకు పంపడం లేదు:** నూటికి నూరు శాతం ఉపాధ్యాయులు పాఠాలే చెప్పాలనే విధానానికి కట్టుబడి ఉన్నాం. యాప్ ల భారం తగ్గిస్తున్నాం. సింగిల్ యాప్ తీసుకువస్తున్నాం. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. పిల్లలను రాజకీయ కార్యక్రమాలకు పంపడం లేదు. గత వైసీపీ పాలనలో మాదిరిగా సీఎం కార్యక్రమానికి పిల్లలను తీసుకెళ్లి దారిపొడవునా నిల్చోబెట్టడం లేదు. పిల్లలు స్కూల్ లో ఉండాలి. వారు ప్రయోజకులుగా మారాలనేదే మా లక్ష్యం. మేం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. ఉపాధ్యాయ సంఘాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. పాజిటివ్ వాతావరణం తీసుకువస్తున్నాం. ఉపాధ్యాయులు సహకరిస్తున్నారు కాబట్టే విద్యారంగంలో సంస్కరణలు తీసుకురాగలుగుతున్నాం.

**ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాల పెంపును ఛాలెంజ్ గా తీసుకున్నాం:** సింగిల్ టీచర్స్ స్కూల్స్ విషయానికి వస్తే 12,512 పాఠశాలల్లో సింగిల్ టీచర్ ఉన్నారు. ఇది వాస్తవం. 30శాతం పాఠశాలల్లో సింగిల్ టీచర్ ఉన్నారు. అందుకే మోడల్ ప్రైమరీ స్కూళ్ల కింద కనీసం 7,8 వేల ప్రైమరీ స్కూల్స్ వస్తే ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడిని అందించే అవకాశం ఏర్పడుతుంది. అందరం కలిసికట్టుగా చేస్తున్నాం. దీనివల్ల లెర్నింగ్ అవుట్ కమ్స్ మెరుగుపడతాయని మేం బలంగా నమ్ముతున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో సీటుకు రికమెండ్ చేయాలని ఎప్పుడైతే ప్రజాప్రతినిధులను తల్లిదండ్రులు అడుగుతారో అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పెరిగాయనే నమ్మకం ఏర్పడుతుంది. దీనిని ఛాలెంజ్ గా తీసుకున్నామని, ఇందుకు రెండేళ్ల సమయం ఇవ్వాలని, కచ్చితంగా చేసి చూపిస్తామని మంత్రి చెప్పారు.అంతకు ముందు బొత్స వ్యాఖ్యలపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్పందిస్తూ.. సభలో ఎప్పుడు ఏ చర్చ జరగాలనేది ఛైర్మన్ నిర్ణయిస్తారని, విద్యారంగంపై జరిగిన చర్చలో పాల్గొనకుండా ప్రశ్నోత్తరాల సమయంలో విద్యారంగంపై చర్చకు పట్టుబట్టడం, తాము చెప్పిందే జరగాలనే ఆలోచన సరికాదని, ఛైర్మన్ నిర్ణయాన్ని తప్పుబట్టేవిధంగా వ్యవహరించిన బొత్స క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు బ్యాంకర్లు అధిక రుణ సౌకర్యం కల్పించాలి: కలెక్టర్ జె.వెంకట మురళి




రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 19 : వ్యవసాయంపై ఆధారపడిన జిల్లాలోని రైతులకు బ్యాంకర్లు అధిక రుణ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలకు రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నందున నిరుపేదల జీవనోపాధి పెంచడానికి రుణ సౌకర్యం కల్పించాలన్నారు. బ్యాంకు అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు. నిరుపేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా రుణ పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం సూర్య ఘర్, చేనేతలకు ముద్ర రుణాలు, అన్ని విభాగాల కార్పొరేషన్ రుణాలు, కిసాన్ డ్రోన్స్, ఎన్ ఎల్ ఎం పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలన్నారు. గేదెల బీమా కొరకు పశుబీమా పథకం అమలుపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఉత్పత్తి రంగాల అభివృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అన్ని రంగాలకు కలిపి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగానికి రూ.10, 054 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.9,321 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రూ.1,154 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.862 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.514 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.168 కోట్లు పంపిణీ చేశామన్నారు. మిగిలినవి ఇతర రంగాలకు రుణాలు అందజేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.13,444 కోట్ల రుణాలు పంపిణీ చేయాలని బ్యాంకర్లకు లక్ష్యాలు నిర్దేశించగా 93.50 శాతానికి చేరినట్లు వివరించారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.12,569 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. గడిచిన రెండు నెలలు, రానున్న 20 రోజుల్లో నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని తెలిపారు. కౌలు రైతులకు రూ.100 కోట్లు రుణాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 1. 89 లక్షల మంది కౌలు రైతులకు కార్డులు జారీ చేశామన్నారు. వారికి ప్రస్తుతం రూ.55 కోట్లు రుణం ఇవ్వగా, పంట రుణాలు అందించాలన్నారు. 7,900 చేనేత కుటుంబాలకు రుణ సదుపాయం కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. పొదుపు మహిళా సంఘాలకు లక్ష్యం మేరకు రుణ సదుపాయం కల్పించాలన్నారు. ముద్ర రుణాల మంజూరులో ప్రస్తుతం 44.40 శాతం లక్ష్యం కాగా, నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని పలు సూచనలు చేశారు. నిరుపేదల జోవనోపాధి వృద్ధి కలగాలంటే రుణాల లక్ష్యాలు మరింత అధికం



కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న అంశాలపై బ్యాంకర్లు దృష్టి సారించి సహకరించాలన్నారు. ఈ సమావేశం ఆర్.బి.ఐ ఎల్డీఓ అభిషేక్, నాబార్డ్ డీడీఎం రవికుమార్, ఎల్ డి ఎం శివకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని తమ్మునికి ఉద్యోగ అవకాశం కల్పించి తన ఔనత్యాన్ని చాటుకున్న బాపట్ల జిల్లా కలెక్టర్



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 19 : ఓ నిరుపేద కుటుంబానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చేయూతనందించారు. కర్లపాలెం మండలం పేరలి గ్రామానికి చెందిన దోమతోటి సందీప్ అనే యువకుడు ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ గత కొంతకాలం క్రితం విద్యుత్ స్తంభంపై విద్యుత్ షాక్ కు గురయ్యారు. సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఇటీవల మృతుని తల్లి ప్రజా విజ్ఞప్తుల వేదికలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. చలించి పోయిన జిల్లా కలెక్టర్ ఇరువురి అధికారులను విచారణకు ఆదేశించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు దయనీయంగా ఉండడం, కుటుంబానికి జీవనోపాధి లేక ఇబ్బంధులు పడటంతో ఎలాగైనా ఆ కుటుంబానికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మృతుని సోదరుడు దోమతోటి సునీల్ కుమార్ కు పొరుగు సేవల పద్ధతిలో ఉద్యోగాన్ని కల్పించి ఆ కుటుంబానికి అండచూపారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో కమాటీగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. తక్షణమే ఆ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ స్వయంగా సునీల్ కుమార్ కు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజదిబోరా, తదితరులు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ పనులకు టెండర్లు సిద్ధం చెయ్యండి :కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 19 : జలజీవన్ మిషన్ క్రింద జిల్లాకు 149 కోట్ల రూపాయ లతో337 పనులు మంజూరు అయ్యా యని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో డిస్టిక్ వాటర్ శానిటేషన్ మిషన్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ క్రింద ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులకు చెప్పారు. జిల్లాలోని సమగ్ర నీటి సరఫరా పథకాలను, త్రాగునీటి బోర్ల మరమ్మతులు చేపట్టడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలోని త్రాగునీటి పథకాలను మరమ్మత్తులు చేపడ్డానికి గుంటూరు ప్రకాశం జిల్లా పరిషత్ 15 ఆర్థిక సంఘం నిధులు ఎంత వచ్చాయి ఎంత విడుదల చేశారు అనే విషయాలను సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే త్రాగునీటి పథకాలకు బోర్ల మరమ్మత్తులకు గ్రామస్థాయిలో పంచాయతీలకు 15 ఆర్థిక సంఘం నిధులు ఎంత మంజూరు అయ్యాయిఅనే విషయాల పై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మరమ్మతులకు గురైన అంగన్ వాడి కేంద్రాలలో టాయిలెట్లను మరమ్మత్తులు చేపట్టడానికి ప్రతిపాదన తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలో మురుగునీటి కాలువల నిర్మాణా లకు గ్రామ పంచాయ తీకి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా మంచినీటి పథకాలను సాగర్ కాలువ ద్వారా పూర్తిస్థాయిలో నింపుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. సముద్ర తీరంలో 6 బీచ్ లు ఉన్నాయని వాటి వద్ద 10బయో టాయిలెట్స్ ను ఏర్పాటు చేయవలసిందిగా పంచాయతి అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ఎంపీడీఓ లు ప్రతిపాదనలు తయారుచేసి పంపాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీల్లో త్రాగునీరు కలుషితం కాకుండా ప్రతినెల మెడికల్ మెడికల్ అధికారులు వాటర్ టెస్టింగ్ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణనీటిసరఫరా శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ అనంత రాజు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి, జిల్లావ్యవసాయ శాఖఅధికారి రామకృష్ణ, గుంటూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఓ కృష్ణ, ప్రకాశం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఓ బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సత్తిబాబు పింఛన్ మంజూరుకు టిడిపి నేతలు ఆరా : వచ్చే నెలలో మంజూరుకు హామీ



కడియం (రాయల్ జర్నలిజం)మార్చి , 19 :తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం జేగురుపాడుకు చెందిన నాగిరెడ్డి సత్తిబాబు రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో మంచంపై కదలలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ పింఛను మంజూరు కాకపోవడం పై టిడిపి నేతలు స్పందించారు.నలభై ఏళ్ల యువకుడైన సత్తిబాబు అవయవాలన్ని చచ్చుపడిపోయి తీవ్ర అనారోగ్యంతో మంచం మీదే జీవచ్ఛవంలా ఉంటున్నా పింఛను మంజూరు కాకపోవడంపై మీడియా, సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను చూసిన ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, టిడిపి వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ లు బుధవారం బాధితుని ఇంటికి వెళ్లారు. సత్తిబాబు ఆరోగ్య పరిస్థితిని చూసి వారు చలించిపోయారు.ఈ పింఛను ఎక్కడ ఆగింది అనేదానిపై జిల్లా వైద్య అధికారులతో ఫోన్లో చర్చించారు.అమరావతి లోనే ఆగినట్లు ఉన్నత అధికారులు ధ్రువీకరించారు. చిన్న సాంకేతిక లోపంతో బెడ్ రీడ్ పేషెంట్లకు ఇచ్చే నెలకు రూ.15 వేలు పింఛను మంజూరు అవ్వలేదని గుర్తించారు. అయితే ఆ విషయం కింది స్థాయి అధికారులకు సమాచారం ఇవ్వకపోవడం వల్ల దానిని సరిచేసుకునే అవకాశాలు లేక నెలల తరబడి పింఛన్ కోసం వీరంతా ఎదురుచూస్తున్నారు. ఆ సమస్యని పరిశీలించి వచ్చే నెలలోనే పింఛను వచ్చే ఏర్పాటు చేస్తామని ఎంపీపీ ప్రసాద్, డాక్టర్ గోరంట్ల వారికి హామీ ఇచ్చారు. అలాగే న్యూరో సర్జన్ అయినటువంటి డాక్టర్ గోరంట్ల సత్తిబాబు మెడికల్ రిపోర్ట్లన్నీ పరిశీలించారు. తగు వైద్య సూచనలు కుటుంబ సభ్యులకి ఇచ్చారు. అలాగే ఇందుకు అవసరమైన కొన్ని మందులను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఎంపీపీ ప్రసాద్ స్థానిక వైద్యులతో చర్చించి ఇక్కడ అందుబాటులో ఉండే కొన్ని మందుల కిట్లు వారం వారం ఇచ్చేందుకు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏమైనా సాంకేతిక లోపం ఉంటే వాటి వివరాలు కింది స్థాయికి చేరవేస్తే సరిచేసుకునే అవకాశం ఉంటుందని కానీ కొందరు అధికారులు అలా చేయక పోవడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తున్నాయ న్నారు.సమాచారం ఇవ్వకుండా పక్కన పెట్టడం వల్ల సత్తిబాబు పించను మంజూరు కాలేద న్నారు. దీనిపై రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చ య్య చౌదరి కూడా సీరియస్ గా ఉన్నారని వీలైనంత వేగంగా మంజూరు చేస్తారని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని, ఎంపీటీసీ నాగిరెడ్డి సూర్య రామకృష్ణ, ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, కూటమి నాయకులు మర్రిడి రమేష్, కర్రి చినబాబు, కొక్కిరమెట్ల శ్రీను,రంకిరెడ్డి చిట్టియ్య,దుడే సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర మంత్రినారా లోకేష్ కి ఘన స్వాగతం పలికిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ఏలూరు(రాయల్ జర్నలిజం).కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా దెందులూరు నియోజకవర్గంలో పర్యటించిన రాష్ట్ర విద్య మరియు ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి పెదపాడు మండలం అప్పన్న వీడులోని హనుమాన్ జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద నియోజకవర్గ కూటమి నాయకులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో మంత్రి నారా లోకేష్ , మంత్రి కొల్లు రవీంద్ర గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తో కలిసి దెందులూరు ఎమ్మెల్యే శ చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ సహా పలువురు కోటమి నాయకులు ప్రభుత్వ శాఖల అధికారులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు.



# ఆరుగురు సభ్యులతో 5 బృందాలుగా 30 మందితో శక్తి బృందాల ఏర్పాటు





భీమవరం, (రాయల్ జర్నలిజం)మార్చి , 19 : మహిళల భద్రతయే ప్రథమ ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశానుసారం, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త ఉత్తర్వుల మేరకు మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు, మహిళల భద్రతకు భరోసాగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 30 మంది సిబ్బందితో 5 శక్తి బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన ఈ శక్తి టీమ్ లను జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రాంభించి, శక్తి బృందాలలో విధులు నిర్వహించు సిబ్బందికి వారు చేయవలసిన విధులు, చేపట్టాల్సిన కార్యక్రమాలు, పాటించవలసిన నియమ నిబంధనలు గూర్చి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో మహిళల పట్ల ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్' ను జిల్లాలో ఏర్పాటు చేసామని ఎస్పీ తెలిపారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్ళను మఫ్టీలో నిఘా ఉంటుందని, ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారన్నారు. మహిళా వివక్ష, హింస, లైంగిక వేధింపులకు సమాజంలో స్థానం లేదన్నారు. మహిళల రక్షణకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అందుకు అనుగుణంగా అనేక కార్యక్రమాలను చేపట్టడంతో పాటు క్షేత్ర స్థాయిలో అమలు చేస్తుందని అన్నారు. ఈ టీమ్స్ లో ఎస్సై నేతృత్వంలో మొత్తం ఆరుగురు సభ్యులు ఉంటారన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్ నకు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112/100 కాల్స్ తో శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలంనకు చేరుకొని సమస్యలను చట్టబద్దంగా పరిష్కారమ య్యేలా చర్యలు చేపట్టేలా సూచించారు.

శక్తి యాప్ లోని ప్రత్యేకతను గురించి తెలియజేస్తూ......

?మహిళలు ఆపదలో ఉన్నప్పుడు శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. (సేవ్ అవర్ సోల్స్) ఆప్షన్ నొక్కితే వారి లోకేషన్, వీడియో, ఆడియో కంట్రోల్ రూమ్ కు చేరుతుందని, పోలీస్ స్టేషన్కు వెళ్లకుండానే ఫిర్యాదు చేసే వీలుందని, అంతేకాకుండా ఫోన్ ఊపినా కూడా సమాచారాన్ని పోలీసులకు చేరుతుందన్నారు. ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలు "సేఫ్ ట్రావెల్" ఆప్షన్ ద్వారా వాహన నెంబర్ ప్రయాణ మార్గాన్ని షేర్ చేయవచ్చని, పోలీస్ కంట్రోల్ రూమ్ వాహనాన్ని ట్రాక్ చేస్తుందని, మార్గం తప్పితే వెంటనే స్పందిస్తుందన్నారు. లైంగిక వేధింపులు, కలహాలు, గృహహింస, సైబర్ క్రైమ్స్, ఫోటో మార్ఫింగ్, పరువు హత్యలు, ఇతర ఏ నేరాల గురించి గివ్ ఎ కంప్లయింట్ ఆప్షన్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చన్నారు. అప్రమత్తత కోసం కుటుంబ సభ్యులు లేదా స్నేహితుల యొక్క ఐదు ఫోన్ నెంబర్లు ఈ యాప్ నందు నమోదు చేసుకోవచ్చని, ఆపద సమయంలో ఎస్.ఓ.ఎస్ నొక్కిన వెంటనే వారికి సమాచారం చేరవేయబడుతుందని తెలిపారు. కేవలం మహిళల వేధింపుల పైనే కాకుండా బహిరంగ మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగం, చీకటి ప్రదేశాలలో అసాంఘిక కార్యకలాపాలు, ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై కూడా ఫిర్యాదు చేయవచ్చని, అత్యవసర సమయంలో నైట్ షెల్టర్స్ అయినా వన్ స్టాప్ సెంటర్ల నందు ఆవాసం పొందవచ్చన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, మీ పరిధిలో ఉన్న ప్రతి సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని, సమస్యల్లో ఉన్న మహిళలకు మేమున్నామనే ధైర్యాన్ని పెంపొందించాలని, అసాంఘిక కార్యకలాపాల కట్టడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.వి.వి సత్యనారాయణ, భీమవరం సబ్ డివిజన్ డిఎస్పీ రావూరి గణేష్ జయసూర్య, నరసాపురం డిఎస్పీ జి.శ్రీ వేద, తాడేపల్లి గూడెం సబ్ డివిజన్ డి.విశ్వనాథ్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వరరావు, ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) డి.సురేష్, ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్రావు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సునీతా విలియమ్స్‌కు ఆదిత్య విద్యార్థుల ఆహ్వానం

**ఆమె ధైర్యం స్ఫూర్తిదాయకం అందుకే ఆమె ధీరవనిత: అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు**




కాకినాడ (రాయల్ జర్నలిజం)మార్చి , 19 :స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అంతరిక్ష వ్యోమగామి ధీరవనిత సునీత విలియమ్స్ రాకకు స్వాగతం పలికినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు.అంతరిక్ష వ్యోమగామి సునీత విలియమ్స్ రాకకు స్వాగతం పలుకుతూ ఆమె విజయానికి అభినందనలు చెబుతూ ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఈరోజు ఒక సుదినం అని అన్నారు. తొమ్మిది నెలలు ఒంటరిగా శూన్యంలో , బ్రతికే ఆశ ఉందో లేదో తెలియని చీకట్లో ఆమె స్థైర్యం, ఆమె ధైర్యం స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. విద్యార్థి యువత పట్టు వదలకుండా ధైర్య సాహసాలతో విజయం వైపు ప్రయాణం చేయాలని, సునీతా విలియమ్స్ ధీరత్వం మార్గదర్శకమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి , కంప్యూటర్స్ విభాగాధిపతి విఎస్ఎన్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు , గౌరీ ప్రియ మరియు విద్యార్థులు కళ్యాణ్, నాని, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ స్టూడెంట్స్ ట్రస్టు సేవల అభినందనీయం




కాకినాడ, (రాయల్ జర్నలిజం)మార్చి , 19 :కాకినాడ పరిసర ప్రాంతాలలో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ (1978) చారిటబుల్ ట్రస్టు ద్వారా విద్య, ఆరోగ్యం, స్వయం ఉపాధికి సహాయ సహకారాలు అందించడం అభినందనీయం అని ప్రముఖ సైకియాట్రిస్టు డాక్టర్ గొర్తి సుబ్బారావు పేర్కొన్నారు. కాకినాడ ఎన్ఎఫ్సిఎల్ రోడ్లో గల డాక్టర్ బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్ ప్రాంగణంలో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ 1978 చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 1లక్ష రూపాయలు చెక్కును భద్రాచలం వృద్ధాశ్రమానికి విరాళంగాను, మరో లక్ష రూపాయలు 4గురు పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ గానూ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ట్రస్టు అధ్యక్షుడు బాదం బాలకృష్ణ అధ్యక్షత వహించగా ట్రస్టు సభ్యుడు గొర్తి సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని విరాళం చెక్కులను పంపిణీ చేసారు. సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ ట్రస్టు చేస్తున్న సామాజిక సేవా కార్య క్రమాలలో తాను భాగస్తుడు కావడం తన పూర్వజన్మ సుకృతమన్నారు.బాదం బాలకృష్ణ మాట్లాడుతూ ట్రస్టు ద్వారా రెండు లక్షల రూపాయల విరాళం చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ట్రస్టు ట్రెజరర్ జగన్నాధరావు, సభ్యులు సీమకుర్తి పాపారావు, బోడా ఆనంద్,రామ్ చరణ్, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన జడ్జి: మతి స్థిమితం లేని యువతికి వైద్యం



కాకినాడ (రాయల్ జర్నలిజం) మార్చి , 19 :సుమారు పది రోజుల నుంచి కాకినాడ నగరంలో మతిస్థిమితం లేక శరీరంపై సగం దుస్తులు కప్పుకుని తిరుగుతున్న యువతికి మానవీయ కోణంలో ఒక జడ్జి స్పందించగా ఆమె ఆదేశాలతో వైద్యం అందుతోంది. పైగా ఆ మతిస్థిమితం లేని యువతికి జడ్జి సహకారంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందించడమే కాక మామూలు స్థితికి వచ్చే పరిస్థితిలో ఉన్నట్లు కనిపిస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్, మూడవ అదనపు జిల్లా కోర్టు జడ్జి పి కమలాదేవి బుధవారం కోర్టు ప్రాంగణంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజుల క్రితం తాను బయటకు వస్తుండగా మతిస్థిమితం లేక ఒంటిపై సగం దుస్తులు కప్పుకొని అక్కడక్కడ తిరుగుతున్న యువతిని చూచానని దీంతో ఆమె ఆచూకీ గమనించాలని తమ సిబ్బందితో పాటు పోలీసులకు తెలియజేశానన్నారు. ఆమె సుమారు పది రోజుల నుంచి కాకినాడ నగర ప్రాంతాల్లో ఈ విధంగా తిరుగుతుందని పోలీసులు బదులివ్వడంతో తాను ఆశ్చర్యానికి గురయ్యానన్నారు. ఈ విషయంపై ఆమెకు మానసిక వైద్యం అందివ్వాలని వైద్యులు దిశ వన్ స్టాప్ సిబ్బంది తెలియడంతో తాను ప్రత్యేకంగా రిసెప్షన్ అనే ఆర్డర్ నిచ్చానని దీంతో ఆమెకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వైద్యం అందిస్తున్నారని చెప్పారు. ఆమె వివరాలు కొద్దిగా తెలుసుకున్నామని కమలాదేవి చెప్పారు. ఆ యువతి కాకినాడ నగరానికి చెందినట్లుగాను వైద్య విద్య చదివినట్లుగా విచారణలో తేలిందన్నారు. త్వరలోనే ఆ యువతిని పూర్తి వివరాల సేకరించిన పిమ్మట వారి ఇంటికి పంపిస్తామని చెప్పారు. ఈ విధంగా మతిస్థిమితం లేక ఎంతోమంది యువతులు దుస్తులు లేకుండా తిరిగేవారు ఉన్నారని వారి పట్ల ఎంతో దయగా వ్యవహరించాలని వీరి కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను ఉపయోగించుకుని అండగా నిలవాలని కమలాదేవి హితవు పలికారు.

# పెట్రోల్ బంకుల్లో ఈ సేవలు పూర్తిగా ఉచితం..



హైదరాబాద్: పెట్రోల్ బంకుల్లో ఈ ఉచిత సేవల గురించి తెలుసా? బంకుల్లో పెట్రోల్, డిజీల్ పోయించుకున్నా.. లేకున్నా.. కొన్ని సేవల్ని ప్రజలు ఉచితంగా పొందొచ్చు. అలాగే కస్టమర్ల పట్ల బంక్ సిబ్బంది దురుసుగా ప్రవర్తించినా.. పెట్రోల్ లేదా డీజిల్‌లో నాణ్యత లోపించినా చమురు సంస్థలకు ఫిర్యాదు చేయవచ్చు. అందుకు సంబంధించిన వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.మనలో చాలా మంది పెట్రోల్ బంకులకు వెళ్లి తమ తమ వాహనాల్లో పెట్రోల్, డీజిల్ కొట్టించుకుంటారు. అక్కడే ఉన్న గాలి మిషన్ ద్వారా వాహనాల టైర్లలో గాలి పెట్టించుకుంటారు. అయితే కొందరు అందుకు డబ్బులు వసూలు చేస్తుం టారు. కచ్చితంగా డబ్బులు ఇవ్వాల్సిం దేనని డిమాండ్ చేస్తుంటారు. మరికొందరు బంక్ సిబ్బంది కస్టమర్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తుంటారు. నాణ్యత లేని పెట్రోల్, డీజిల్ పోసి.. అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతుంటారు.ఇలాంటి సమయాల్లో ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియదు. ఇదే కాకుండా పెట్రోల్ బంకుల్లో చాలా సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. కానీ వాటి గురించి ఎవరికీ పెద్దగా అవగాహన ఉండదు. బంకుల్లో పెట్రోల్ లేదా డీజిల్ కొట్టించినా, కొట్టించకపోయినా కొన్ని సౌకర్యాలు పొందవచ్చు. బంకుల్లో ఆయా సౌకర్యాలు లేకుంటే నేరుగా పెట్రోలియం సంస్థలకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు. బంకుల్లో అందించే సేవలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.పెట్రోల్ బంకుల్లో వాహనాలకు గాలి ఉచితం. టైర్లలో గాలి నింపడానికి, చెక్ చేసుకోవడానికి బంకుల్లో తప్పనిసరిగా సంబంధిత ఎయిర్ మిషన్ ఉండాలి. ఓ వ్యక్తి కూడా అందుబాటులో ఉండాలి. గాలి పూర్తిగా ఉచితం. వారి సర్వీస్ నచ్చితే మాత్రం టిప్ రూపంలో డబ్బు ఇవ్వొచ్చు. అంతేకానీ.. డబ్బులు డిమాండ్ చేయకూడదు.ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహిళల్లో చాలా మంది ఎదుర్కొనే సమస్యల్లో వాష్ రూమ్స్ ఒకటి. బయట టాయిలెట్స్ లేక మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా అన్ని పెట్రోల్ బంకుల్లో కచ్చితంగా శుభ్రతమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉండాలి. అవి కూడా పూర్తిగా ఉచితం.ఇక బంకుల్లో స్వచ్ఛమైన తాగునీరు కూడా అందుబాటులో ఉండాలి. అందుకు బంకు యజమాని నాణ్యత కలిగిన ఆర్వో యంత్రం, నీటి సదుపాయం ఇస్తారు. ఎవరైనా సరై ఉచితంగా ఆ నీటిని తాగొచ్చు.అనుకోని ప్రమాదం జరిగితే వెంటనే చికిత్స అందించేందుకు ప్రథమ చికిత్స కిట్ కూడా ఉండాలి. కిట్‌లోని వైద్య పరికరాలను, మెడిసిన్ ఎప్పటికప్పుడు మార్చడం తప్పనిసరి. అలాగే అత్యవసర సమయాల్లో ఫోన్ చేసుకునేందుకు సదుపాయం కూడా ఉంటుంది.పెట్రోల్ లేదా డీజిల్ నాణ్యతపై అనుమానం కలిగితే అక్కడే చెక్ చేసుకోవచ్చు. ఇందుకు కావాల్సిన పరికరాలు, ఫిల్టర్ కాగితాలు కూడా బంకు వాళ్లే ఇవ్వాల్సి ఉంటుంది. దీంతోపాటు పెట్రోల్ లేదా డీజిల్ తక్కువగా వస్తుందనిపించినా.. అక్కడే పరీక్షించుకోవచ్చు. కస్టమర్ల నుంచి ఫిర్యాదు స్వీకరించటానికి పెట్టె అందుబాటులో ఉంచాలి. వినియోగదారుల ఫిర్యాదు, సలహాలు, సూచనలు రాసి అందులో వేయొచ్చు పెట్రోల్ బంకుల్లో పైన చెప్పిన సదుపాయాలు ఏ ఒక్కటి లేకపోయినా.. కస్టమర్ల పట్ల బంకు సిబ్బంది దురుసుగా ప్రవర్తించినా చమురు సంస్థలకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. ఇండియన్ ఆయిల్: 1800233355, హెచ్‌పీసీఎల్: 18002333555, భారత్ పెట్రోలియం: 1800224344, రిలయన్స్: 18008919023 నెంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

# ఏపీలో రేషన్‌కార్డులు ఉన్నవారు వెంటనే ఇలా చేయండి..



అమరావతి : ఏపీలో ప్రతి నెలా ప్రభుత్వం రేషన్ బియ్యం, ఇతర సరుకుల్ని పంపిణీ చేస్తోంది. రేషన్‌కార్డులు ఉన్నవారు ప్రతి నెల ఈ సరుకుల్ని తీసుకుంటున్నారు. అయితే రేషన్‌కార్డులు ఉన్నవారిని అధికారులు అలర్ట్ చేశారు. ఓ ముఖ్యమైన అంశంపై సూచన చేశారు. రేషన్‌కార్డులు ఉన్నవారిలో చాలామంది ఈకేవైసీపీ చేసుకోలేదు.. వెంటనే ఈకేవైసీ చేయించుకోవాలని.. లేకపోతే ఏప్రిల్ 1 నుంచి సరుకుల్ని పంపిణీ చేయరని అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ కార్డులు ఉన్నవారికి ముఖ్యగమనిక.. రేషన్ కార్డుదారులకూ ఈకేవైసీ నమోదు తప్పనిసరి చేశారు. ఒకవేళ ఎవరైనా ఇప్పటికీ ఈకేవైసీ చేయించుకోకుంటే వచ్చే నెల నుంచి రేషన్ బియ్యం పొందేందుకు వీలు లేదని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎన్ఐసీ (జాతీయ సమాచార సంస్థ) ఆధ్వర్యంలో పౌర సరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేసే వాటిలో పారదర్శకత కోసం సాఫ్ట్‌వేర్‌ను అప్డేట్ చేస్తున్నారు. గతంలో రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ లేకపోయినా సరే సరకులు ఇచ్చే వారు. కానీ ఇకపై అలా కుదరదని.. ఈకేవైసీ నమోదు చేసుకున్నవారికే సరుకులు ఇస్తారు. ఈకేవైసీ నమోదు చేసుకోని వారంతా త్వరగా చేసుకోవాలని సూచిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో రేషన్‌కార్డులు ఉన్నవారు కొందరు ఈకేవైసీ చేయించుకోలేదని.. వారు వెంటనే నమోదు చేయించుకోకపోతే ఏప్రిల్‌లో బియ్యం ఇవ్వరు. అయితే ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వివిధ కార్యక్రమాల్లో భాగంగా ఇంటింటికి వెళ్లి ఈకేవైసీపీ చేస్తున్నారు. ఈ విషయాలను గమనించి నమోదు చేసుకోవాలంటున్నారు. రేషన్ కార్డుకు ఈకేవైసీ అనుసంధానం కాని వారి జాబితాలను సిద్ధం చేస్తున్నారు. డీలర్లకు వీరి సమాచారాన్ని అందజేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈకేవైసీ చేసుకోని వారు ఐదేళ్ల నుంచి 60 ఏళ్లలోపు వయసున్న వారు రేషన్ షాపులకు వెళ్లి ఈ-పోస్‌పై వేలిముద్ర వేస్తే.. డీలర్ లాగిన్‌లో ఈకేవైసీ పూర్తి చేసుకోవచ్చని సూచించారు. ఈ విషయాన్ని అందరూ గమనించాలని అధికారులు కోరారు.ఏపీ మార్కెట్ ధరల పర్యవేక్షణ కోసోం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ధాన్యంపై రెండు శాతం ఉన్న మార్కెట్ రుసుమును ఒక శాతానికి తగ్గించేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించింది. 'చిరుధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలి.. ప్రస్తుతం 13 జిల్లాల్లో ధరల నివేదిక కేంద్రాలు ఉండగా.. వాటిని 26 జిల్లాల్లోనూ ప్రారంభించాలి' అని మంత్రులు తెలిపారు. 'నిత్యావసర వస్తువుల రవాణాలో ఇబ్బందులను పరిష్కరించాలి' అన్నారు. 'ధాన్యంలో తేమ 17 నుంచి 20 శాతం ఉన్నా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటాము' అన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్.

# ఉచిత బస్సు ప్రయాణానికి మరిన్ని నిధులు.. ఆ జిల్లాల నుంచి కొత్త బస్సులు..

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టింది. మొత్తం రూ. 3,04,965 కోట్లతో రూపొందించిన ఈ బడ్జెట్‌లో రైతుభరోసా, ఉచిత విద్యుత్, గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాలకు భారీ కేటాయింపులు చేశాయి. ఉచిత బస్సు సౌకర్యంతో ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 94 శాతానికి పెరిగింది. అంతే కాకుండా..ఆ జిల్లాల నుంచి ఎలక్ట్రికల్ బస్సులను కూడా అందుబాటులో తెచ్చారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క మొదట కేబినెట్ ముందుకు బడ్జెట్ తీసుకురాగా.. మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తర్వాత అసెంబ్లీలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు ఉండగా.. మూల వ్యయం రూ.36,504 కోట్లుగా నిర్ణయించారు.బడ్జెట్ కేటాయింపుల్లో విభాగాల వారీగా.. భారీ కేటాయింపులు చేశారు. దీనిలో ముఖ్యంగా ఆరుగ్యారెంటీలకు రూ.56,084 కోట్లు కేటాయించారు. దీనిలో రైతుభరోసా కింద రూ.18 వేల కోట్లు, చేయూత పింఛన్లకు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లకు రూ.12,571 కోట్లు కేటాయించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకానికి రూ.2,080 కోట్లు కేటాయించగా.. గృహజ్యోతి పథకం ద్వారా 50 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. గృహజ్యోతి పథకం కోసం రూ.1,775 కోట్లు రాయితీ ఇచ్చినట్లు బడ్జెట్ ప్రసంగంలో మంత్రి తెలియజేశారు.గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 43 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.600 కోట్లు కేటాయించారు. విద్యుత్ రాయితీకి రూ.11,500 కోట్లు, రాజీవ్ యువ వికాసం పథకానికి రూ.6 వేల కోట్లు కేటాయించారు. వీటితో పాటు.. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకంలో ఉప భాగం అయిన ఉచిత బస్సు పథకానికి రూ.4,305 కోట్లు కేటాయించారు. ఈ పథకం ద్వారా మహిళలకు రూ.5006 కోట్లు ఆదా అవుతుందని బట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉచిత బస్సు సౌకర్యంతో ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 94 శాతానికి పెరిగిందని తెలిపారు.ఇదిలా ఉండగా.. ఈ పథకంలో ఇప్పటికే ప్రతీ జిల్లాల నుంచి ఉచిత బస్సులను నడుపుతున్న ప్రభుత్వం.. ఎలక్ట్రికల్ ఎక్స్ ప్రెస్ బస్సులను కూడా తీసుకొచ్చింది. నిజామాబాద్ నుంచి కామారెడ్డి మీదుగా.. సిద్దిపేట వరకు కొత్తగా ఎలక్ట్రికల్ ఎక్స్ ప్రెస్ బస్సులను నిజామాబాద్ - 2 డిపో నుండి నడుపుతున్నట్లు నిజామాబాద్ డిపో 2 మేనేజర్ సాయన్న తెలిపారు. సిద్దిపేట నుండి నిజామాబాద్ కు కూడా ఆరు ట్రిప్పులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు.



# యాదగిరీశుడి సేవలో మిస్ వరల్డ్..



హైదరాబాద్: మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం సాంప్రదాయ చీరకట్టులో ఆలయానికి చేరుకున్న ఆమె.. స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఆమెకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేయగా.. వేద పండితులు వేదాశీర్వచం ఇచ్చారు. యాదగిరిగుట్టను సందర్శించటం అదృష్టంగా భావిస్తున్నట్లు పిస్కోవా అన్నారు.తెలంగాణలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా దర్శించుకున్నారు. మంగళవారం (మార్చి 18) ఉదయం సాంప్రదాయ చీరకట్టులో యాదగిరి గుట్ట కొండపైకి చేరుకున్న క్రిస్టినా.. ముందుగా ఆలయ మాఢవీధుల్లోని ఈశాన్య ప్రాంతంలో గల అఖండజ్యోతిని దర్శించుకున్నారు. అనంతరం గర్భగుడిలోని స్వయంభు పంచ నారసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అంతకు ముందు ఆలయ అర్చకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆలయ ముఖ మండపంలో పిస్కోవాకు వేద ఆశీర్వచనం అందించారు. ఆ తర్వాత స్వామి వారి లడ్డూ ప్రసాదం, చిత్రపటం, శేష వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన క్రిస్టినా పిస్కోవా.. యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని సందర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. యాదగిరి గుట్ట ఆలయానికి గొప్ప చరిత్ర ఉందని, సంస్కృతికి నిదర్శనంగా ఆలయం నిలుస్తుందని చెప్పారు.కాగా.. 2024 ఏడాకి గాను క్రిస్టినా పిస్కోవా మిస్ వరల్డ్‌గా నిలిచారు. హైదరాబాద్ నగరంలో జరగనున్న మిస్ వరల్డ్ 2025 ప్రీ-ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ లో భాగంగా ఆమె మంగళవారం నగరానికి వచ్చారు. మిస్ వర్డల్ కాంపిటిషన్‌లో 120 మంది పాల్గొంటున్నారని చెప్పారు. వారందరూ కూడా యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శించి మంచి అనుభూతిని పొందనున్నారని వెల్లడించారు. క్రిస్టినా పిస్కోవా హైదరాబాద్ నగరంలోని చౌమహల్లా ప్యాలెస్, ఫలక్‌నుమా ప్యాలెస్‌లను సైతం సందర్శించనున్నారు. ఈనెల 20న మధ్యాహ్నం 12:00 గంటలకు హోటల్ టూరిజం ప్లాజాలో మిస్ వరల్డ్ %-%2025 ప్రీ-లాంచ్ కార్యక్రమానికి ఆమె హాజరు కానున్నారు. ఈ మేరకు ఈవెంట్ ఆర్గనైజర్లు ఏర్పాట్లు చేస్తున్నారు.ఇక యాదగిరిగుట్ట ఆలయానికి 18 మంది సభ్యులతో పాలక మండలిని రేవంత్ సర్కార్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు అసెంబ్లీలో బిల్లు పెట్టగా..శాసనసభ, మండలి మంగళవారం ఆమోదం తెలిపాయి. గవర్నర్ ఆమోదం తర్వాత ఛైర్మన్, ఇతర సభ్యులతో పాలకమండలిని ఏర్పాటు చేయనున్నారు. ఆలయానికి చెందిన 1,241 ఎకరాల్లో టెంపుల్ సిటీ ఏర్పాటు చేయనుండగా..పాలకమండలికి స్వయం ప్రతిపత్తి ఇవ్వనున్నారు. ఈ మేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అసెంబ్లీలో ప్రకటన చేశారు.

# మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నిజం చేసేలా..



హైదరాబాద్: తెలంగాణలోని అల్పాదాయ, మధ్యతరగతి ప్రజలకు రేవంత్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. హైదరాబాద్ నగరంలో సొంతింటి కలను నిజం చేసేలా.. ఓఆర్ఆర్ సమీపంలో శాటిలైట్ టౌన్‌షిప్‌లు నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ టౌన్‌షిప్‌లలో అల్పాదాయ, మధ్యతరగతి ప్రజలకు ఇండ్లు నిర్మించి ఇస్తామని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.తెలంగాణలోని మధ్య తరగతి ప్రజలకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. హైదరాబాద్ పరిధిలో ఆయా వర్గాల సొంతింటి కలను నిజం చేసేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగు రోడ్డుని ఆనుకొని హైదరాబాద్ నగరం నలువైపులా శాటిలైట్ టౌన్ షిప్‌లు ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. అసెంబ్లీలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.3.04 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి.. అల్పాదాయ మరియు మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా గృహ సముదాయాలను నిర్మించే ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇస్తామని ఆశలు రేకెత్తించి చివరకు నిరాశ నిస్పృహలనే మిగిల్చిందని ఈ సందర్భంగా భట్టి వ్యాఖ్యనించారు. అసంపూర్తిగా నిలిచిపోయిన గృహాలలో 34,545 నిర్మాణాలకు, 305.03 కోట్లు నిధులను కేటాయించి, వాటిని అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. ఇక ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని 2024, మార్చి నెలలో ప్రారంభించి, ఇండ్ల పట్టాలను ఆడబిడ్డల పేరుతోనే ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.రూ. 22,500 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతి నియోజకవర్గానికి కనీసం 3,500 చొప్పున మొత్తంగా నాలుగు లక్షల యాభై వేల ఇండ్లను మంజూరు చేస్తామని భట్టి తెలిపారు.. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. ఇప్పటికే అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు.ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని.. గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లకు లోబడి విద్యుత్తును వినియోగిస్తున్నవారికి ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నట్లు ఆర్థిక మంత్రి వెల్లడించారు. ఈ పథకం క్రింద 50 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. గృహజ్యోతి పథకం కోసం ఇప్పటికే 1,775.15 కోట్లు విద్యుత్ సంస్థలకు సబ్సిడీగా చెల్లించడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడుతుందని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టి వెల్లడించారు.

# కేసీఆర్.. మళ్లీ మొదటికి?



హైదరాబాద్: తెలంగాణ బడ్జెట్ ఇంకాస్సేపట్లో సభ ముందుకు రాబోతోంది. ఆర్థిక మంత్రిత్వ శాఖను పర్యవేక్షిస్తోన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రతిపాదనలను సభకు సమర్పించనున్నారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.. శాసన మండలిలో దీన్ని ప్రవేశపెట్టనున్నారు.2024-25 ఆర్థిక సంవత్సరంలో 2,91,059 కోట్ల రూపాయలతో బడ్జెట్‌ను?ప్రవేశపెట్టింది. ఈ సారి ఈ సంఖ్య మూడు లక్షల కోట్లు దాటిందని తెలుస్తోంది. 3.20 లక్షల కోట్ల రూపాయల అంచనాతో వార్షిక బడ్జెట్ రూపొందినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో సమావేశమైన మంత్రివర్గం కొద్దిసేపటి కిందటే ఈ ప్రతిపాదనలను ఆమోదించింది.ఈ ఉదయం నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం భట్టి విక్రమార్క.. బడ్జెట్ ప్రతిపాదనలతో అసెంబ్లీకి చేరుకున్నారు. అనంతరం మంత్రివర్గ సమావేశానికి హాజరయ్యారు. రేవంత్ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై ఎన్నో అంచనాలు ఉన్నాయి.నీటి పారుదల ప్రాజెక్టులు, వ్యవసాయం, గృహ నిర్మాణం, సంక్షేమ పథకాలకు ఎలాంటి కేటాయింపులు ఉంటాయనేది ఆసక్తి రేపుతోంది. గృహావసరాలకు సరఫరా చేస్తోన్న ఉచిత విద్యుత్‌కూ అంచనాలకు తగ్గట్టుగా కేటాయింపులు ఉండొచ్చని తెలుస్తోంది. రేవంత్ సర్కార్.. పన్నుల ద్వారా వచ్చే ఆదాయం, పన్నేతర రాబడిపై దృష్టి సారించినట్లు చెబుతున్నారు.భట్టి విక్రమార్క ప్రవేశపెట్టబోయే బడ్జెట్ ప్రతిపాదనల సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి, భారత్ రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ గైర్హాజర్ కావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఆయన అసెంబ్లీ రాలేదని చెబుతున్నారు. ఇంట్లో నుంచే బడ్జెట్ ప్రతిపాదనల ప్రసంగాన్ని వీక్షిస్తారని, దీనిపై విశ్లేషిస్తారని సమాచారం.నిజానికి- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సైతం ఆయన గైర్హాజర్ అవుతారంటూ మొదట్లో వార్తలొచ్చిన విషయం తెలిసిందే. గవర్నర్ ప్రసంగానికి హాజరయ్యారు. ఇప్పుడీ కీలక సమయంలో మళ్లీ అసెంబ్లీకి రాకూడదని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ ప్రతిపాదనలపై సభలో జరిగే చర్చలకూ కేసీఆర్ రాకపోవచ్చని సమాచారం.

# గుడి కడుతున్న వ్యక్తి.. గుప్త నిధుల కోసం తవ్వకాలు.. సీన్ కట్ చేస్తే



అమరావతి :ఈజీగా మనీ సంపాదించడం కోసం ఓ ముఠా గుప్త నిధులు కోసం తవ్వకాలు చేయాలని ప్లాన్ చేసింది. గుప్త నిధులు తవ్వకాలు చేసేందుకు ఓ డబ్బున్న వ్యక్తిని కిడ్నాప్ చేసిందా ముఠా. పక్కా ప్రణాళికతో మడకశిర పోలీసులు గుప్తనిధుల తవ్వకాల ముఠా గుట్టు రట్టు చేసి.. కిడ్నాప్‌కు గురైన ఇద్దరిని కాపాడారు. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలానికి చెందిన మనోహర్ అనే వ్యక్తి కర్ణాటకలోని మధుగిరి తాలూకా పుట్టెనహళ్ళి గ్రామంలో అదృష్ట భైరవి అని గుడి నిర్మిస్తున్నాడు. మధుగిరి చెందిన సిద్ధగంగప్ప అనే వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడి.. ఈజీగా డబ్బు సంపాదించాలనుకుని ఒక ముఠా ఏర్పాటు చేసుకున్నాడు. గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపితే ఈజీగా డబ్బు సంపాదించవచ్చని.. పుట్టెనహళ్ళి గ్రామంలో అదృష్ట భైరవి గుడి కడుతున్న మనోహర్‌ను గుప్త నిధుల తవ్వకాల ముఠా సంప్రదించింది.అయితే గుప్త నిధుల తవ్వకాలకు సహకరించాలని మనోహర్ చెప్పడంతో.. సిద్ధగంగప్ప ముఠా మనోహర్‌ను కిడ్నాప్ చేశారు. తుపాకులతో బెదిరించి మనోహర్‌ను చేతులు, కాళ్లు కట్టేసి బంధించారు. మనోహర్ దగ్గర అసిస్టెంట్‌గా ఉన్న రవి అనే అతన్ని బంగారం అమ్మి డబ్బులు తీసుకు రమ్మన్నారు సిద్ధ గంగప్ప ముఠా. బంగారం అమ్మి 11 లక్షలు సిద్ధగంగప్ప ముఠాకు ఇచ్చారు. అయితే ఆ డబ్బులు సరిపోకపోవడంతో.. ఇంకా ఐదు కోట్ల రూపాయల డబ్బులు కావాలని సిద్ధ గంగప్ప బెదిరించాడు. దీంతో మనోహర్ తన ఆస్తి అమ్మి నాలుగు రోజుల్లో డబ్బులు తీసుకుని వస్తారని కిడ్నాపర్ సిద్ద గంగప్పను నమ్మించి ఎలాగోలా బయటపడ్డాడు. కిడ్నాపర్ల చెర నుంచి బయటపడ్డ మనోహర్ గుడిబండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జరిగిన విషయం అంతా పోలీసులకు వివరించాడు. దీంతో ఇంకా కిడ్నాపర్ల చెరలో ఉన్న మరో ఇద్దరిని రక్షించేందుకు పోలీసులు పక్కా ప్రణాళిక రూపొందించారు. డబ్బులు తీసుకునేందుకు కిడ్నాపర్ ముఠాలో ప్రధాన నిందితుడు సిద్ధ గంగప్పను మడకశిర రప్పించాడు మనోహర్.డబ్బుల కోసం మడకశిర వచ్చిన కిడ్నాపర్‌తో పాటు మరో ఆరుగురిని పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కిడ్నాపర్ల దగ్గర ఉన్న మూడు తుపాకులతో పాటు రెండు కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుప్త నిధుల తవ్వకాల కోసం సహకరించలేదని ఏకంగా కిడ్నాప్ చేసి మనోహర్‌ను 5 కోట్లు డిమాండ్ చేయడంతో పాటు తుపాకులతో బెదిరించడంతో.. పోలీసులు ఈ కేసును సీరియస్‌గా తీసుకొని నిందితులను పట్టుకున్నారు.

# ఇండియా తీసేసి.. భారత్ పెట్టండి! కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



న్యూఢిల్లీ : రాజ్యాంగాన్ని సవరించి, ఇండియా అనే పదాన్ని "భారత్" లేదా "హిందూస్థాన్"తో భర్తీ చేయాలన్న అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలన్న సుప్రీంకోర్టు ఆదేశాన్ని వెంటనే పాటించాలని ఢిల్లీ హైకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ విషయంపై పిటిషనర్ తమ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి జస్టిస్ సచిన్ దత్తా కూడా అనుమతి ఇచ్చారు. 2020లో సుప్రీంకోర్టు ఈ విషయాన్ని సమీక్షించాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ, ఎటువంటి చర్య తీసుకోలేదని పిటిషన్‌లో ఆరోపించారు. పేరు మార్పు కోసం అనేక అభ్యర్థనలు వచ్చినా ప్రభుత్వాలు విస్మరించాయని పిటిషనర్ తరఫున న్యాయవాది కోర్టుకు వెల్లడించారు.ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించడం తప్ప వేరే మార్గం లేదనే పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1ని సవరించాలని కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరఫున న్యాయవాది కోర్టును కోరారు. ఇండియా అనే పేరు వలస వారసత్వం అని, ఇది దేశ నాగరికత నైతికతను పూర్తిగా సూచించదని, అయితే భారత్ దాని సాంస్కృతిక, చారిత్రక గుర్తింపులో లోతుగా పాతుకుపోయిందని కోర్టుకు తెలిపారు. నవంబర్ 15, 1948న రాజ్యాంగ సభలో జరిగిన చర్చల సందర్భంగా, దేశాన్ని 'భారత్' లేదా 'హిందూస్థాన్'గా పేరు మార్చడంపై విస్తృతమైన చర్చలు జరిగాయని పిటిషనర్ హైలైట్ చేశారు.అయితే, రాజ్యాంగ తుది వెర్షన్ రెండు పేర్లను అలాగే ఉంచింది, ఈ విషయం పరిష్కారం కాకుండా వదిలివేసింది. "భారత్ అనేది మన దేశపు ఏకైక పేరు అని నిర్ధారించడం ద్వారా ఇండియా స్థానంలో భారత్ లేదా హిందూస్థాన్ పెట్టాలని పిటిషనర్ కోర్టును కోరారు. 2020లో సుప్రీంకోర్టు ఆదేశాలను కేంద్ర పాటించేలా చూడాలని విన్నవించుకున్నారు. పిటిషన్ నమహా తరపు సీనియర్ న్యాయవాది సంజీవ్ సాగర్ వాదలతో ఏకీభవించిన ఢిల్లీ హైకోర్టు.. ఇండియా స్థానంలో భారత్ లేదా హిందూస్థాన్ అని పెట్టాల్సిందిగా సుప్రీం తీర్పును అనుసరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# అన్ ప్లాన్డ్- సముద్రంలో స్పేస్ క్యాప్సుల్ దిగిన చోట..!

న్యూఢిల్లీ : భూమికి సుదూరంగా ఎక్కడో అంతరిక్ష కేంద్రంలో 286 రోజుల పాటు గడిపిన భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్.. క్షేమంగా తిరిగివచ్చారు. తోటి వ్యోమగామి బ్యారీ బుచ్ విల్మోర్‌తో కలిసి భూమండలానికి చేరుకున్నారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ల్యాండ్ అయ్యారు.భారత కాలమానం ప్రకారం ఈ తెల్లవారు జామున సరిగ్గా 3:27 నిమిషాలకు స్పేస్ ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సుల్ క్రూ- 9.. ఫ్లోరిడాలో గల నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్‌కు చేరుకుంది. అక్కడి నుంచి వారిద్దరినీ టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో నాసాకు చెందిన జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తీసుకెళ్లారు. 45 రోజుల పాటు అక్కడే రిహాబిలిటేషన్‌లో గడపనున్నారు.ఫ్లోరిడా తీరంలో స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ నేరుగా సముద్రంలో దిగింది. లక్షలాది మంది నాసా యూట్యూబ్ లైవ్ స్ట్రీమింగ్ ద్వారా దీన్ని వీక్షించారు. భూ వాతావరణంలోకి తిరిగి ప్రవేశించిన కొద్ది నిమిషాలకే ఈస్టర్న్ టైమ్ జోన్ ప్రకారం..సాయంత్రం 5:57 నిమిషాలకు క్యాప్సూల్ సురక్షితంగా నీటిలో దిగింది. ఆ వెంటనే నాసా కంట్రోల్ రూమ్‌లో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి.అమెరికన్ వ్యోమగామి సునీత విలియమ్స్, బ్యారి విల్మోర్‌తో పాటు నిక్ హేగ్, రష్యన్ వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్ ఈ క్యాప్సూల్‌లో ఉన్నారు. ఈ క్యాప్సుల్ భూ కక్ష్యలోకి ప్రవేశించే సమయంలో కొద్దిసేపు కమ్యూనికేషన్ బ్లాక్ అవుట్ ఏర్పడింది. నాసా దాన్ని క్షణాల్లోనే పునరుద్ధరించగలిగింది.తొలుత నిగ్ హేగ్ నాసాను ఉద్దేశించి మాట్లాడారు. ఇదొక అద్భుత ప్రయాణంగా అభివర్ణించారు. దాదాపుగా 2,000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో ఈ డ్రాగన్ క్యాప్సుల్ భూ కక్ష్యలోకి ప్రవేశించింది. సముద్ర జలాల్లోకి క్యాప్సుల్ దిగిన వెంటనే నాసాకు చెందిన రికవరీ టీమ్ అలర్ట్ అయింది. వారిని అందులో నుంచి సురక్షితంగా బయటికి తీసుకొచ్చింది.ఆ వెంటనే సునీత విలియమ్స్, ఇతర ఆస్ట్రోనాట్లను హ్యూస్టన్‌కు తరలించారు. వారిని బయటికి తీసుకుని రావడానికి ప్రత్యేక పరికరాలను వినియోగించారు. స్పేస్ సూట్‌లోనే కనిపించారు వ్యోమగాములు. స్పేస్ సూట్‌లోనే వారిని ప్రత్యేక వాహనంలో హ్యూస్టన్‌లోని నాసా కేంద్రానికి తీసుకెళ్లారు.ఈ స్పేస్ క్యాప్సుల్ ల్యాండ్ అయిన చోట



డాల్ఫిన్లు కనిపించాయి. క్యాప్సుల్ చుట్టూ తిరుగుతూ సందడి చేశాయి. దాదాపుగా 3 నుంచి 4 డాల్ఫిన్లు అక్కడే తిరుగాడటం కనిపించింది. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ వీడియో క్లిప్‌ను నాసా జాన్సన్ స్పేస్ సెంటర్ తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో పోస్ట్ చేసింది. అన్ ప్లాన్డ్ వెల్‌కమ్ క్రూ అంటూ క్యాప్షన్ యాడ్ చేసింది.

# విశాఖ ఉక్కుపై నిర్ణయం మారలేదు - కేంద్రం అనూహ్య ట్విస్ట్..!

అమరావతి :ఏపీలో రాజకీయంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అటు కేంద్రం.. ఇటు ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు పరిష్కారం లభించిందని అంతా భావించారు. కొద్ది నెలల క్రితం కేంద్రం రూ 11,440 కోట్లు ప్లాంట్ కోసం కేటాయించారు. కేంద్రం ఈ నిధుల ప్రకటన ద్వారా ఇక ప్రయివేటీకరణ ఉండదని ముఖ్య నేతలు చెబుతూ వచ్చారు. ఇక, తాజాగా డిపార్టుమెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అస్సెట్ మేనేజిమెంట్ (దీపం) విశాఖ స్టీల్ ప్లాంట్ భవిష్యత్ పైన అనూహ్య ట్విస్ట్ ఇస్తూ రాసిన లేఖ సంచలనంగా మారుతోంది.



**కేంద్రం తాజా నిర్ణయం**

విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రం నిర్ణయం కొత్త ట్విస్ట్ ఇచ్చింది. స్టీల్ ప్లాంట్ లో పెట్టబడుల ఉప సంహరణ నిర్ణయానికే కట్టుబడి ఉన్నట్లు మరోసారి తేల్చింది. దీంతో, విశాఖ ఉక్కును నూటికి నూరు శాతం అమ్మేయాలనుకున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంలో మార్పు లేదని స్పష్టత ఇచ్చింది. కొద్ది నెలల క్రితం స్టీల్ ప్లాంట్ ను ఆర్దిక ఇబ్బందుల నుంచి బయట పడేసేందుకు కేంద్రం ఆర్దిక ప్యాకేజీ ప్రకటించింది. రూ 11,440 కోట్లు ప్రకటించింది. స్టీల్ ప్లాంట్ కు పూర్వ వైభవం తీసుకొస్తా మని కేంద్ర మంత్రులు కుమార స్వామి, శ్రీనివాస వర్మ చెప్పకొచ్చారు. ఇదే సమయంలో ప్లాంట్ లో కార్మికుల సంఖ్య ను తగ్గించటం పైనా చర్చ జరుగుతోంది.

**నిర్ణయం మారలేదు**

ఉద్యోగులను వీఆర్ఎస్ ఇచ్చి పంపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. తాజాగా కేంద్ర ప్యాకేజీతో స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఉండదని కూటమి నేతలు చెబుతున్నా.. పబ్లిక్ గ్రీవెన్స్ ద్వారా కార్మిక నాయకుడు పాడి త్రినాధరావు.. నాలుగేళ్ల క్రితం కేంద్ర కేబినెట్ కమిటీ ఆన్ ఎకనమిక్ ఎఫైర్స్ (సిసిఇఎ) వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తామని స్టీల్‌ప్లాంట్‌పై నిర్ణయం చేసిందని, తాజా పరిస్థితి ఏమిటని..వివరణ కోరారు. అప్పటి నిర్ణయంలో ఏ మార్పు ఇంతవరకూ జరగలేదని కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి అజరు నాగ్‌పాల్ నుంచి సమాధానం వచ్చింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉండే డిపార్టుమెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అస్సెట్ మేనేజి ట్ (దీపం) నుంచి వచ్చిన లేఖ ఇప్పుడు మరో సారి ఆందోళనకు కారణమవుతోంది.

**కార్మికుల్లో కొత్త ఆందోళన**

కేంద్రం ప్యాకేజీ ప్రకటించిన తరువాత ఇక ప్రయివేటీకరణ అనేది ఉత్పన్నం కాదని కూటమి లోని ముఖ్య నేతలు చెప్పుకొచ్చారు. అయితే, కార్మిక సంఘాల నేతలు మాత్రం బ్యాంకులకు స్టీల్ ప్లాంట్ అప్పులను తీర్చడానికి, పన్నులు కట్టడానికేనని వాదించారు. అయినా, కూటమి నేతలు మాత్రం ఇక స్టీల్ ప్లాంట్ కు ఇబ్బంది లేదని.. ఉత్పత్తి పెంపు పైన ఫోకస్ చేయాలని సూచించారు. ఇప్పుడు కాంట్రాక్టు కార్మికులను తొలగించే ప్రక్రియ కొనసాగుతోంది. తాజా లేఖతో విశాఖ ఉక్కుకు సంబంధించి 100 శాతం పెట్టుబడుల ఉపసంహరణకే కేంద్రం కట్టుబడి ఉన్నట్లు స్పష్టం అవుతోంది. ఇప్పుడు కేంద్రం నుంచి కార్మిక సంఘం నేతకు రాసిన లేఖ పైన కార్మిక సంఘాలు భగ్గుమంటున్నాయి. ఇక, కూటమి నేతలు ఎలా స్పందిస్తారనేది కీలకంగా మారుతోంది.

# Tragic Loss: NRI Family from Andhra Pradesh Mourns Children Killed in U.S. Storm



Severe weather conditions have unleashed destruction across various states in America, causing roofs and buildings to collapse under the ferocity of the strong winds. Tornadoes have added to the chaos, creating a terrifying scenario for residents. The storms have been devastating, with reports indicating that approximately 35 individuals have lost their lives, and numerous others have suffered injuries. Among the affected, a Non-Resident Indian (NRI) family from Andhra Pradesh has been plunged into deep mourning due to a heartbreaking incident in North Carolina.During these tragic events, two young children belonging to an NRI family originally from Tenali in Guntur district met their demise. The sorrowful news has cast a shadow over Tenali Aitanagar, marking a period of mourning. The catastrophic incident occurred while the children were asleep, leading to the partial collapse of their residence. Sharon Nathaniel, the children's mother and daughter of Bishop Gaddam Thomas from Tenali, had married American Nathaniel Liviska in 2007, and the family had since made America their home. The couple was blessed with two sons and a daughter, living together until this unforeseen tragedy struck their lives.The strong winds have not only resulted in fatalities but have also caused significant structural damage. In Oklahoma alone, it is estimated that around 300 houses have been completely destroyed. The impact of these storms has been widely felt, with Kansas, Missouri's Baker's Field area, Mississippi, Amarillo in Texas, Arkansas, and Alabama among the most affected regions. The death toll includes 8 individuals from Kansas, 12 from Missouri, 6 from Mississippi, and 3 each from Amarillo, Arkansas, and Alabama.The unfortunate demise of the two children, Sadhu Joshiah, aged 13, and Joshua Ashew, aged 11, occurred when a large tree fell on their house amidst the storm's fury in the early hours of a Sunday. The family, which had been residing in America, faced this calamity, sending shockwaves back to their relatives in India. Sharon's mother, Mary Grace, and brother, Sadhu Thomas, made immediate arrangements to travel to America upon receiving the distressing news, hoping to provide support and deal with the aftermath of this tragedy.This incident highlights the destructive power of natural disasters and the profound impact they can have on families, irrespective of geographic boundaries. The story of the NRI family from Andhra Pradesh, facing such a grave loss far from their homeland, underscores the unpredictable nature of life and the importance of community support during times of despair.

# Wife Detained by Immigration While Husband Casts Vote for Trump



Bradley Bartell, a supporter of Trump's immigration policies, faced an unexpected crisis when his wife, Camila Muñoz, was detained by immigration authorities. Muñoz, a Peruvian citizen, was legally working on her residency process, but despite this, she was stopped and questioned by immigration officials when they returned from their honeymoon in Puerto Rico.After dating for two years, Bartell and Muñoz had just married and were planning their future together. They hoped to buy a house and raise Bartell's son from a previous relationship. However, their dreams were shattered when Muñoz was detained after revealing she was in the process of obtaining legal residency. Despite her clear intentions to follow the law, she was still held by immigration officers.This story is not unique. There have been several similar cases where women, despite no criminal record and actively working on their legal residency, have been detained by U.S. immigration authorities. These cases have sparked growing concern among the public and advocacy groups. However, U.S. immigration officials have yet to address these troubling incidents.Muñoz's detainment is especially ironic considering Bartell's previous support for policies targeting "criminal illegal immigrants," not individuals like his wife, who were following the legal path. When asked if she was an American citizen, Muñoz truthfully responded, marking a turning point in their lives and highlighting the unintended consequences of strict immigration laws.This case has drawn attention to the impact of immigration policies on families trying to follow legal procedures. It has sparked a broader discussion on the fairness of these laws, with many questioning their effectiveness and the way they are applied to individuals seeking to legally reside in the U.S. The silence from immigration officials only deepens concerns and calls for reform.

# Hyderabad's Gude Sai Divesh Joins Nvidia with Rs. 3 Crore Salary



A Hyderabad native, Gude Sai Divesh Chowdary, has clinched a highly prestigious position at Nvidia, a major player in the chip manufacturing industry based in the United States, with a staggering annual compensation of Rs. 3 crore. Originating from LB Nagar, Hyderabad, Sai Divesh's educational journey commenced at Ramadevi Public School, where he studied from fifth to tenth grade before going on to complete a degree in Computer Science Engineering at NIT Kurukshetra.Following his undergraduate studies, Sai Divesh embarked on a master's degree in Cloud and AI technology at the University of Southern California in Los Angeles. His outstanding academic performance there paved the way for his selection as a development engineer at Nvidia. Prior to this, he had already stepped into the professional world with a job at Newtanix, where he earned an annual salary of Rs. 40 lakhs.Sai Divesh's achievements are not just limited to his professional career; he has consistently excelled in academics, sports, and competitive events throughout his life. His current project involves the development of an AI-based application, showcasing his continued commitment to innovation and technology. The son of Krishna Mohan, a real estate businessman, and Ramadevi, a former public school teacher, Sai Divesh has indeed made his family proud with his remarkable accomplishments.

# Multiple Tesla Vehicles Set on Fire in Las Vegas



In the early hours of a Tuesday, a Tesla Collision Center located on West Badura Avenue in Las Vegas, Nevada, became the scene of a shocking incident. Multiple Tesla vehicles were deliberately set ablaze, marking a severe act of vandalism against the renowned electric vehicle manufacturer. The Las Vegas Metropolitan Police Department has taken charge of the investigation into what is suspected to be an arson attack. This unsettling event forms part of a concerning pattern of recent aggressions directed at Tesla's facilities and cars.The incident, which unfolded at approximately 2:45 a.m., did not just result in the destruction of property through fire. It also saw the Tesla service center defaced with graffiti, indicating a targeted attack against the company. Images from the site captured the extent of the damage, with several Tesla cars completely engulfed in flames. This deliberate act of vandalism has sparked a thorough investigation as law enforcement seeks to uncover the motives behind the attack and identify those responsible.As the investigation progresses, authorities are piecing together evidence from the scene, including surveillance footage and the graffiti, to gain insights into the perpetrator's identity and motives. The community and Tesla enthusiasts are awaiting further updates, hoping for swift justice in response to this brazen act of destruction. The incident has raised alarm over the safety of Tesla's properties and the broader implications for corporate security.

# French Politician Calls for Return of Statue of Liberty to France

A recent uproar has emerged surrounding the Statue of Liberty, an iconic emblem of American freedom and democracy. This dispute was ignited by Raphael Glucksmann, a notable French politician, who has called for the statue's return to France. He posits that the principles upon which the Statue of Liberty was bestowed to the United States by France in 1886 are no longer evident in America's current policies and practices.Originally a gift symbolizing the enduring friendship between the United States and France, the Statue of Liberty stands at a towering height of 305 feet. However, Glucksmann's demand has stirred a significant controversy, challenging the long-standing symbol of Franco-American unity. This bold assertion questions the very ideals of liberty and freedom that the statue has represented for over a century.The American response to Glucksmann's demands has been notably sharp and defensive. Caroline Livit, the White House press secretary, criticized the French politician's stance, suggesting that France should instead be appreciative of the support it has received from the United States over the years. This exchange highlights a deepening rift, further exacerbated by Glucksmann's criticism of US President Trump's approach to the Ukraine War.This dispute over the Statue of Liberty not only reignites discussions on international relations and historical gifts but also reflects the current tensions between the values espoused by these monumental nations. As the debate continues, the focus remains on whether the foundational ideals of liberty



..and friendship that the statue symbolizes are being upheld in today's political climate

## Trump Administration to Lay Off Hundreds of Government Scientists and Researchers



The Trump administration's budget plans have caused concern among scientists, especially with proposed job cuts and funding reductions for the Environmental Protection Agency (EPA). This follows earlier efforts by President Trump to reduce the size of the federal workforce, including firing thousands of workers from federal agencies and USAID. Now, the administration is considering cutting hundreds of jobs for EPA scientists and researchers who play a key role in addressing environmental issues like pollution, water safety, and climate change.These job cuts are part of a broader strategy to reduce government spending, which Trump highlighted in February. He proposed cutting 65% of the EPA's 17,000 employees, aiming to streamline operations and reduce what the administration considers excessive spending.The potential layoffs, especially of around 1,500 scientists, could have serious consequences. These scientists are crucial for researching and addressing environmental problems. Many Democratic lawmakers are worried about the negative impact these cuts could have on public health and the environment. Without these experts, the U.S. could face more pollution and worsening climate change effects.In response to the concerns, EPA spokesperson Molly Vasilio said the agency is undergoing changes to improve its operations. She assured the public that the EPA is still committed to protecting clean air, water, and land. While no final decisions have been made about the layoffs, the agency is working to remain effective.The administration's push for reduced government spending has also gained support from figures like Elon Musk, who has led layoffs at USAID. This aligns with Trump's goal of cutting wasteful government costs. However, many in the scientific community are anxious about what this means for the future of environmental research and policy.In summary, the Trump administration's plan to cut EPA jobs and reduce funding raises concerns about the future of environmental protection. While the administration argues it's about fiscal efficiency, many worry it could harm environmental progress and public health in the long run.

## Lokesh Jokes About Buying Jagan a Mobile Phone Over WhatsApp Doubts



The Andhra Pradesh government, under the NDA, has launched a pioneering initiative to streamline access to over 200 public services via a WhatsApp portal. This digital gateway enables residents to effortlessly engage with government services, negating the need for physical office visits and the associated wait times. The initiative has received widespread acclaim for its convenience and efficiency, marking a significant stride in enhancing citizen-government interaction.However, the initiative has not been without its detractors. The YCP has initiated a smear campaign, falsely alleging that the WhatsApp service compromises personal and private data, including Aadhaar numbers. This accusation prompted a discussion in the Andhra Pradesh Assembly, where IT Minister Lokesh robustly defended the platform. He assured that there was no breach of data security, emphasizing that WhatsApp simply functions as a medium to view documents without having access to any private information. "All the data is secure with the government, and WhatsApp is only a service that is able to display the concerned documents. They do not have access to any files or private matter. If any YCP leader can prove that WhatsApp has been hacked and personal data is out, I will personally give them 10 crore rupees from my pocket," Lokesh firmly declared.In a light-hearted turn during the assembly discussion, Minister Lokesh addressed the skepticism of Jagan Mohan Reddy, who had expressed doubts about the service, citing his lack of a mobile phone. Lokesh humorously suggested, "Jagan Garu said he does not even have a mobile phone. In that case, I can ask our finance minister, Keshav Garu, to buy him a mobile phone and teach him how to use this WhatsApp governance service so that his doubts will also be clarified." This remark was met with laughter and applause, showcasing the confidence in the digital platform's security and functionality.The WhatsApp governance service, branded as the Mana Mitra app, currently facilitates a variety of services including temple services, payment of electricity bills, booking of bus tickets, revenue services, and municipal services. The government has announced plans to expand the range of services available through this app, indicating a commitment to further enhancing the accessibility and convenience of public services for the residents of Andhra Pradesh.As the government continues to innovate and improve the delivery of public services, the Mana Mitra app stands as a testament to the potential of digital governance in making bureaucratic processes more user-friendly and efficient. This initiative not only simplifies the interaction between citizens and the government but also sets a benchmark for other states to follow in harnessing technology for public welfare.

## New Zealand PM Hits the Streets for Cricket in Delhi



Meeting Chris was an unforgettable experience. He greeted me warmly, immediately inquiring if I preferred batting or bowling. Upon learning I was a batsman, he was keen to know who I admired the most in the game. His enthusiasm was palpable, making it clear that he genuinely wished me a good time. He expressed appreciation for my coming and wished me all the best, which was incredibly encouraging.The interaction with Chris was not just about pleasantries; it was filled with lighthearted moments that made the day even more memorable. He jokingly said, "Head I win, till you lose," sparking laughter all around. His open-ended question, "What would you like to do?" put the ball in my court, making me feel valued and respected in the conversation. It was evident that Chris was not only interested in making a connection but also in ensuring that the experience was enjoyable and engaging for me.Chris's approach to the conversation was remarkably humble and inclusive. Despite his expertise and knowledge in cricket, he referred to me as the cricket Guru, emphasizing that I was the boss in this scenario. This humility and willingness to place others in the spotlight showcased his genuine character and made the interaction even more special.As we proceeded, Chris's encouragement was evident in his actions and words. He applauded my efforts, calling me a "speed demon" and praising my left-arm bowling. His acknowledgment of the talent present, coupled with his gratitude for the good game, highlighted his supportive nature. It was clear from his interactions that Chris values and celebrates the skills and achievements of others, making him a truly remarkable individual to meet and engage with.In conclusion, the time spent with Chris was filled with laughter, encouragement, and genuine interaction. His approachable demeanor, combined with his enthusiasm for cricket and respect for those around him, made the experience truly enriching. It was a day that not only highlighted Chris's character but also left a lasting impression on everyone present.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










# చరిత్ర సృష్టించనున్న హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్!



ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లను అరుదైన రికార్డ్ ఊరిస్తోంది. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే ఇప్పటి వరకు ఏ ఆటగాడు సాధించిన ఈ రికార్డ్ ఈ ఇద్దరిలో ఒకరి సొంతమవ్వనుంది. కెప్టెన్లుగా ఈ ఇద్దరిలో ఎవరు టైటిల్ గెలిస్తే వారికి ఈ అరుదైన రికార్డ్ దక్కుతుంది. ఐపీఎల్ 2022 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా టైటిల్ అందుకున్న విషయం తెలిసిందే.ఐపీఎల్ 2023 సీజన్‌లోనూ గుజరాత్‌ను ఫైనల్ చేర్చిన హార్దిక్ పాండ్యా.. ఫైనల్లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించలేక తృటిలో టైటిల్ కోల్పోయాడు. ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు ట్రేడింగ్ విండో ద్వారా ముంబై ఇండియన్స్‌లోకి వచ్చిన అతను.. రోహిత్ శర్మ వారసుడిగా ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. కానీ ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాడు. అతని సారథ్యంలో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమై.. పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్‌తో తన ఐపీఎల్ ప్రయాణం కొనసాగించిన శ్రేయస్ అయ్యర్.. ఆ జట్టును ఫైనల్ చేర్చినా విజేతగా నిలబెట్టలేకపోయాడు. ఐపీఎల్ 2022 సీజన్ మెగా వేలంలో కేకేఆర్‌కు వెళ్లిన అతను ఆ జట్టు సారథిగా ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్‌ను అందుకున్నాడు. అయితే ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలంలోకి వచ్చిన అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అతనికే జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించింది. గత 18 సీజన్లలో పంజాబ్ కింగ్స్ 17వ కెప్టెన్‌గా అయ్యర్ గుర్తింపు పొందాడు.హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్‌లో ఎవరు టైటిల్ గెలిచినా.. ఐపీఎల్ చరిత్రలోనే రెండు ఫ్రాంచైజీల తరఫున టైటిల్ అందుకున్న తొలి కెప్టెన్‌గా నిలవనున్నారు. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఇప్పటి వరకు 9 మంది కెప్టెన్లు ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడారు. ఇందులో ఆరుగురు భారత ఆటగాళ్లు ఉండగా.. మరో మరో ముగ్గురు ఆస్ట్రేలియా ప్లేయర్లు ఉన్నారు. కానీ ఎవరూ కూడా రెండు జట్ల తరఫున టైటిల్ ముద్దాడలేదు. ఇందులో కేకేఆర్ మాత్రమే ఇద్దరు కెప్టెన్లతో టైటిల్ గెలిచింది. గౌతమ్ గంభీర్, శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో ఆ జట్టు టైటిల్ అందుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిస్తే ముంబై ఇండియన్స్, సీఎస్‌కే, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ ఈ జాబితాలో చేరనున్నాయి.ప్రస్తుతం రెండు జట్ల తరఫున ఫైనల్ ఆడిన తొలి కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ నిలిచాడు. అతను ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున 2020 సీజన్‌లో ఫైనల్ ఆడటంతో పాటు 2024లో కేకేఆర్‌కు టైటిల్ అందించాడు. ఇక టైటిల్ అందించిన కెప్టెన్‌ను వదిలేసిన ఫ్రాంచైజీగా కేకేఆర్.. జట్టు నుంచి తప్పుకున్న ఆటగాడిగా అయ్యర్ గుర్తింపు పొందారు.

# ఐపీఎల్ 2025లో కొత్త సంప్రదాయం.. చరిత్రలోనే తొలిసారిగా...!

ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి వేళైంది. మార్చి 22న ఓపెనింగ్ సెర్మనీతో ఈ ఎడిషన్ ప్రారంభం కానుంది. అయితే ఈ సారి మరో కొత్త సంప్రదాయానికి తెర తీయనున్నారు. ఐపీఎల్ క్రికెట్ చరిత్రలోనే తొలిసారిగా సరికొత్త విధంగా ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించేందుకు సిద్ధమ్మయారు. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం.ఐపీఎల్ 2025 ఓపెనింగ్ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానం వేదికగా జరగనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తొలి మ్యాచ్ లో తలపడనున్నారు. అయితే ప్రతీ సీజన్ లోనూ తొలి మ్యాచ్ రోజు ప్రారంభోత్సవ వేడుకను ఘనంగా జరపడం ఆనవాయితీగా వస్తోందన్న సంగతి తెలిసిందే. ఈ ఓపెనింగ్ సెర్మనీలో పలువురు బాలీవుడ్ స్టార్స్ తో ఆటపాటలు, డ్యాన్సులు ఇతర హంగామా కూడా ఉంటుంది. అలా ఈ సారి షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, దిశా పటానీ, శ్రద్ధా కపూర్, శ్రేయా ఘోషల్ సహా పలువురు హాజరై సందడి చేయనున్నారు.అయితే ఎప్పుడూ ఈ ప్రారంభోత్సవ వేడుకలను ఓపెనింగ్ మ్యాచ్ గ్రౌండ్ లోనే నిర్వహిస్తారు. కానీ ఈ సారి మాత్రం.. ఏకంగా 13 వేదికల్లో నిర్వహించేందుకు బీసీసీఐ ఏర్పాట్లు చేయనుండటం విశేషం. ఐపీఎల్ చరిత్రలో తొలిసారి ఇలా జరగడం. ఐపీఎల్ 2025 వేదికలైనా కోల్‌కతా, హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై, గౌహతి, అహ్మదాబాద్, లక్నో, ముంబై, చండీగఢ్, బెంగళూరు, ఢిల్లీ, జైపూర్, ధర్మశాల.. ఇలా 13 వేదికల్లో మ్యాచ్‌లు జరగనుండగా.. ఓపెనింగ్ సెర్మనీని అన్ని వేదికల్లో నిర్వహిస్తున్నారు. దీనికి రాష్ట్ర సంఘాలు కూడా సహకరించనున్నట్లు తెలిసింది. అంతకుముందు ఐపీఎల్ 2017లో 8 జట్లు పాల్గొనగా.. ఆ 8 జట్లకు సంబంధించిన హోం గ్రౌండ్ లో ఐపీఎల్ ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించారు.

# బికినీ బీచ్‌లో త్రిధా విరహ వేదన

బికినీలు, స్విమ్ సూట్లతో దుమ్ము రేపడం త్రిధా చౌదరికి కొత్తేమీ కాదు. ఆశ్రమ్ వంటి బోల్డ్ వెబ్ సిరీస్ లో గుబులు పుట్టించే నటనతో ఆకట్టుకున్న ఈ బ్యూటీ, వరుస ఫోటోషూట్లతో సోషల్ మీడియాల్లోను భారీ ఫాలోయింగ్ సంపాదించుకుంది. తాజాగా త్రిధా షేర్ చేసిన ఇన్‌స్టా ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్‌గా మారింది.త్రిధా చౌదరి బీచ్ లో బోల్డ్ ఫోజ్ గుబులు పెంచుతోంది. ఈ బ్యూటీ టోన్డ్ దేహశిరుల్ని ఎలివేట్ చేస్తూ బ్లాక్ బికినీలో అందాలు ఆరబోసింది. ముఖ్యంగా త్రిధా ఒంటిపై ఆ నల్లని టాటూలు యూత్ ని ఆకర్షిస్తున్నాయి. ఇంతకుముందు త్రిధా చౌదరి ఫూల్ సైడ్ ట్రీట్ ప్రత్యేకంగా చర్చకు వచ్చింది. చిక్ స్విమ్‌వేర్ స్టైల్ లో క్యూట్ బ్యూటీ ఎంతో అందంగా కనిపించింది. దానికి భిన్నంగా ఇప్పుడు బ్లాక్ బికినీలో బీచ్ లో ఫోజులిచ్చింది. బికినీలు, స్విమ్‌సూట్‌లతో బీచ్‌వేర్ వార్డ్‌రోబ్ లో త్రిధా ప్రత్యేకతను ఈ ఫోటోషూట్లు ఎలివేట్ చేస్తున్నాయి. ప్రస్తుతం త్రిధా వరుస ఫోటోషూట్లు వైరల్ గా దూసుకెళుతున్నాయి.కెరీర్ మ్యాటర్ కి వస్తే.. సూర్య వర్సెస్ సూర్యచిత్రంలో నిఖిల్ సరసన నటించిన ఈ భామ ఆ తర్వాత మనసుకు నచ్చింది అనే చిత్రంలోనూ నటించింది. సెవెన్, అనుకున్నదొక్కటి అయినదొక్కటి చిత్రాల్లోను నటించింది. ప్రస్తుతం వెబ్ సిరీస్ లతోను పేరు తెచ్చుకుంటోంది. కొన్నేళ్ల క్రితం స్పాట్ లైట్ అనే వెబ్ సిరీస్ లో త్రిధా అందాలు ఆరబోసిన తీరు చర్చగా మారింది. వెబ్ సిరీస్ ఆద్యంతం వేడెక్కించే లిప్ లాక్ లతో గుబులు పెంచింది. ఆ తర్వాత బాలీవుడ్ లో షంషేరా లాంటి భారీ చిత్రంలోనూ నటించింది. ఇటీవలి వెబ్ సిరీస్ ఆశ్రమ్ 3 తనకు మంచి పేరును తెచ్చింది.



# 'విశ్వంభర'లో గ్యాంగ్ లీడర్



మెగాస్టార్ చిరంజీవి బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తూ అభిమానుల్లో ఉత్సాహం పెంచుతున్నారు. 60 ప్లస్ వయసులోను ఆయనలోని ఎనర్జీ నేటితరం హీరోలకు స్ఫూర్తినిస్తోంది. అంతేకాదు ప్రస్తుతం నటిస్తున్న సోషియో ఫాంటసీ మూవీ- విశ్వంభర కోసం మెగాస్టార్ మేకోవర్ సాధించిన విధానం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ సినిమా నుంచి విడుదలవుతున్న ప్రతి స్టిల్ మెగాభిమానులతో పాటు తెలుగు ప్రజలందరిలోను చర్చగా మారుతున్నాయి.దానికి కారణం ఆయన 60 ప్లస్ ఏజ్‌లోను నవయువకుడిలా కనిపిస్తుండడమే. విశ్వంభర ప్రారంభమయ్యే క్రమంలోనే చిరు జిమ్ లో శారీరకంగా చాలా శ్రమిస్తున్నారని టాక్ వినిపించింది. ఆ కఠినమైన శ్రమ ఊరికే పోలేదు. అది సినిమాలోని ప్రతి ఫ్రేమ్‌లోను కనిపించనుందని తాజాగా రిలీజైన స్టిల్స్ చెబుతున్నాయి. మెగాస్టార్ ఎంతో యంగ్ గా కనిపించడమే కాదు.. తిరిగి గ్యాంగ్ లీడర్, రౌడీ అల్లుడు రోజుల్ని వెనక్కి తెచ్చారంటూ అభిమానులు ఖుషీ అయిపోతున్నారు. ప్రస్తుతం వెబ్‌లో షికార్ చేస్తున్న చిరు ఫోజ్ చూడగానే, ఘరానా మొగుడు తిరిగి వచ్చాడని జగదేక వీరుడు..వెనక్కి వచ్చాడని కాంప్లిమెంట్లు ఇస్తున్నారు. ఒక పాట మినహా చిత్రీకరణ పూర్తయిందని కథనాలొస్తున్నాయి. బింబిసార ఫేమ్ మల్లిడి వశిష్ఠ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.ఈ సినిమా తర్వాత చిరంజీవి- అనిల్ రావిపూడి ప్రాజెక్ట్ జూన్ మొదటి వారంలో ప్రారంభం కానుంది. ఈ సినిమా చిత్రీకరణ స్టూడియో సెటప్‌లో కాకుండా, సుందరమైన గ్రామీణ నేపథ్యంలో జరుగుతుందని తెలుస్తోంది. ఈ చిత్రం సంక్రాంతి 2026కి విడుదల కానుంది. అనీల్ రావిపూడి మార్క్ కామెడీ ఎంటర్ టైనర్ ఇది. ఇందులో అదితీరావ్ హైదరీ, తమన్నా కథానాయికలుగా నటించే వీలుందని తెలుస్తోంది. అయితే చిత్రబృందం అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. గతంలో సంక్రాంతి కి వస్తున్నాం చిత్రంతో చార్ట్ బస్టర్ సాంగ్స్ అందించిన సంగీత దర్శకులు భీమ్స్ సిసిరోలియో, తమ్ముడు ఫేం రమణ గోగుల ఈ ప్రాజెక్ట్ కోసం సౌండ్‌ట్రాక్ కంపోజ్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది.చిరంజీవి గతంలో ఊరికి ఇచ్చిన మాట, పల్లెటూరి మొనగాడు, శివుడు శివుడు శివుడు, ఖైదీ, అల్లుడా మజాకా, ఆపద్బాంధవుడు, ఇంద్ర, సింహపురి సింహం వంటి గ్రామీణ నేపథ్య సినిమాల్లో నటించారు. అదే తరహా గ్రామీణ నేపథ్య సినిమాని అనీల్ రావిపూడితో ప్లాన్ చేయడం ఆసక్తిని కలిగిస్తోంది.

# డ్రాగన్ రంగంలోకి దిగేదెప్పుడంటే?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ 'వార్ -2' షూటింగ్ లో ఉండగానే 'డ్రాగన్ ' పనులు కూడా మొదలు పెట్టాడు. 'డ్రాగన్' కి అవసరమైన లుక్ కోసం బాడీలో మార్పులు తీసుకొచ్చాడని లీకైన తాజా ఫోటోలను బట్టి తెలుస్తోంది. తారక్ తాజా లుక్ లో మరింత స్లిమ్ గా కనిపిస్తున్నాడు. మునుపటి కంటే మరింత వెయిట్ తగ్గాడు. ముఖంలోనూ చిన్న పాటి మార్పులు గమనించవచ్చు.అలా ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ అవసరమైన లుక్ పనులు మూడు నెలల క్రితమే మొదలు పెట్టడంతో అది దిగ్విజయంగా పూర్తయింది. ఇటీవలే 'వార్ 2' షూటింగ్ నుంచి కూడా తారక్ రిలీవ్ అయ్యాడు. దీంతో ఓ నెల రోజుల పాటు విరామం తీసుకుంటాడు. అటుపై ఏప్రిల్ చివరి నుంచి 'డ్రాగన్' షూటింగ్ లో తారక్ జాయిన్ అవుతాడని సమాచారం. ఇప్పటికే ప్రశాంత్ నీల్ 'డ్రాగన్' షూటింగ్ మొదలు పెట్టిన సంగతి తెలిసిందే.తారక్ లేని సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈనెలతో పాటు ఏప్రిల్ ముగింపు వరకూ కూడా ఇతర పాత్రలపైనే షూటింగ్ కొనసాగుతుంది. అటుపై తారక్ ఎంట్రీ ఇచ్చిన దగ్గర నుంచి అతడి పోర్షన్ పైనే ప్రశాంత్ నీల్ దృష్టి పెట్టనున్నాడు. ఇక తారక్ లుక్ పరంగా మార్పులు తీసుకురావడానికి ఇంకా నెల రో జులు సమయం ఉంది. ఈ గ్యాప్ లో అవసరమైన మార్పులు చేయోచ్చు.మరి ఇదే గ్యాప్ లో ఫ్యామిలీతో వెకేషన్ ఏమైనా ప్లాన్ చేస్తున్నాడా? అన్నది కూడా తెలియాలి. కొంత కాలంగా తారక్ షూటింగ్ లతోనే బిజీ బిజీగా గడిపాడు. 'దేవర' పూర్తయిన వెంటనే 'వార్ -2' లో జాయిన్ అవ్వ డంతో ఇప్పటి వరకూ విశ్రాంతి దొరకలేదు. దీంతో ఫ్యామిలీకి ఎక్కువ సమయం కేటాయించలేకపోయాడు. మరి ఈ గ్యాప్ లో ఫారిన్ టూర్ చెక్కేసిన ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM